నవంబర్ '08

# స్పందన

ఆధ్యాత్మిక మాసపత్రిక



**యెహోవాయందు భయభక్తులు గలవారి చుట్టూ ఆయన దూత కావలియుండి వారిని రక్షించును.** యోహాను 10:15

1976 - 2008 32
సంవత్సరాలుగా
దేవుని అపార కృపలో

# స్పందన
ఆధ్యాత్మిక మాస పత్రిక

*The largest circulated Telugu monthly since 32 years*

**నవంబర్ 2008** | **సంపుటి 32** | **సంచిక 11**

వ్యవస్థాపక, ప్రధాన సంపాదకులు : **ఆచార్య ఆరార్కే మూర్తి**
ప్రచురణకర్త, సంపాదకులు : **డా॥ దేవసహాయం దండల**
గౌరవ సంపాదకులు : **డా॥ జ్ఞాన భాస్కర్**
సహకారం : **పాస్టర్ పి. సురేశ్ బాబు**
సంపాదక వర్గం : **బ్రదర్ జి. దేవరాజు, బ్రదర్ కె. పరమానందం, బ్రదర్ ఎన్. దేవానంద్, శ్రీమతి ఎన్. లిల్లీ భాస్కర్**
సహాయ సంపాదకులు : **బ్రదర్ డి. ఎఫ్రాయిం, బ్రదర్ డేవిడ్ అబ్రహాం**

## ఈ సంచికలో

దానము-హృదయము
గ్రీకు, తెలుగు నేర్చుకోండి
డబ్బు - డబ్బు
ప్రేమమయుడు
ఇండస్‌బ్రిడ్జి
నిర్గమకాండం
సద్గురువు
గల్లనుడా కట్టు

## చందా వివరాలు

| | స్వదేశంలో | విదేశాలకు |
|---|---|---|
| 1 సంవత్సరం | రూ. 100 | $ 20 |
| జీవిత సభ్యత్వం | రూ. 1000 | $150 |
| పోషక సభ్యత్వం | రూ. 100 (ప్రతినెల) | $20 |

అందరికీ అందుబాటులో ఉండాలని సం. చందా రు.100 గానే ఉంచాము. వాస్తవానికి రెట్టింపు ఖర్చవుతుంది. పత్రిక చందాకు మించి పరిచర్య అభివృద్ధి కోసం కానుకలు పంపుచున్న చందాదారులకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు, స్పందన పరిచర్య నిమిత్తం మీరు పంపే కానుకలు, చెక్కులు, డ్రాఫ్టులు, ఎం.ఓ.లు, స్పందన SPANDANA పేరు మీద ఈ క్రింది అడ్రస్‌కు పంపాలి. మీ కానుక అందిన వెంటనే స్పందన ఆఫీసు నుండి ఉత్తరం రాస్తాము.

**స్పందన ఆధ్యాత్మిక మాస పత్రిక**
పోస్టు బాక్సు 415, దుర్గాగ్రహారం, విజయవాడ- 520002, ఫోన్ (0866) 2456547
సెల్ - 9490113300 లేదా 994833522
E-mail : read_spandana@yahoo.com / saviorsheartbeat@gmail.com

*Founder & Chief Editor* **ACHARYA R. R. K MURTHY**
Printed, Published and owned by **DEVASAHAYAM DANDALA**
Printed at **Spandana Offset Printers**, For Spandana Graphics & Published from # 30-3-13, Durga Agraharam, VIJ - 2.




# స్పందన - ప్రతి స్పందన

**మేలులు:**

స్పందన మాసపత్రిక ద్వారా మేమెంతో ఆధ్యాత్మిక మేలులు పొందుచున్నాము. మీ సేవ కొరకు ప్రార్థిస్తూ కానుక పంపుచున్నాము.

**శోభవలెంటీనా, కడప**

ప్రభువు నామమున వందనములతో దేవసహాయం గారికి స్పందన మాస పత్రిక ద్వారా నేనెంతో ఆధ్యాత్మికమేలులు పొందుచున్నాము. క్రమముగా పంపుచున్నందుకు వందనములు. నా కొరకు, నా కుటుంబము కొరకు ప్రార్థించ గలరు.

**ఎ. హేమలత, హన్మకొండ**

**లోతైన విషయములు:**

మీరు పంపుచున్న స్పందన పత్రిక ప్రతినెల చదువుచున్నాను. లోతైన విషయములు తెలియజేయుచున్నందులకై మీకు నా నిండు వందనములు.

**యన్. చంద్రలీల, ఉయ్యూరు**

**ప్రతిక చక్కగా ఉంది:**

అయ్యా ఆచార్య ఆరార్కే మూర్తిగారికి, దేవసహాయం గారికి వందనములు. పత్రిక చక్కగా ఉంది. ఆరార్కేగారి రేడియో ప్రసంగాలు "నిర్గమ కాండం" బాగుంది. "నవనూతనం" దేవసహాయం గారు వ్రాసిన ఆధ్యాత్మిక లోతులు చక్కని హెచ్చరిక. క్లుప్త ప్రసంగాలు రిఫరెన్సుతో సహా "యెహోవా పండుగలు" కాపరులకెంతో ఉపయోగం. కవరుపైన "చిన్న బాలుడు" బొమ్మ చాలా బాగుంది.

**వై.జె. మోహనరావు, విశాఖపట్నం**

**ఆధ్యాత్మిక ఆహారము:**

మీరు పంపుచున్న "స్పందన" ఆధ్యాత్మిక మాస పత్రికను చదువుచున్నంత సేపు ఆత్మీయ ఆహారము భుజించుచున్నట్లు అనిపిస్తుంది. పత్రికలోని ఆరార్కే మూర్తిగారి, దేవ సహాయంగారి వర్తమానములు, టి.వి. ప్రసంగాలు చదువుతూ, వింటుంటే నేను మా కుటుంబము ఎంతో ఆత్మీయముగా బలపడుతున్నాము.

**జి. దేవసహాయం, హైదరాబాద్**

**ఆధ్యాత్మిక విషయాలు:**

దైవజనులైన ఆరార్కేమూర్తిగారికి, దేవసహాయంగారికి స్పందన పుస్తకము మేము ఎన్నో ఆధ్యాత్మిక విషయాలు గ్రహించుటకు తోడ్పడుచున్నందులకై మీకు మా హృదయపూర్వకవందనములు.

**డి.పి.ఎలిజెబెత్ రాణి, కడపజిల్లా**

**దీవెనకరంగా:**

శుభవార్త ఛానల్‌లో మీరు ప్రసారం చేస్తూన్న "స్పందన" అను ప్రోగ్రామ్ మాకెంతగానో దీవెనకరంగా ఉంటుంది. మీ ప్రోగ్రామ్ మరింతగా అభివృద్ధి చెంది యేసుప్రభుని గురించి శుభవార్త ప్రపంచమంతటా విస్తరించాలని ప్రార్థిస్తున్నాము. మాకు స్పందన పత్రిక పంపగలరు.

**పద్మకిరణ్, అల్లవరం**

## సంపాదకీయం

# దాతృత్వ పరీక్ష

స్వార్ధం అనేది క్రైస్తవజీవితంలో మచ్చుకు కూడా కానరాకూడదని దేవుని చిత్తం. నేను అనే సర్వనామాన్ని జాగ్రత్తగా పసికట్టి చూడాలి. మనల్ని మనం ఉపేక్షించుకొని ఇతరుల కష్టనష్టాలలోనికి ప్రవేశించాలి. దాతృత్వమంటే ఏమిటి? ఇతరులకు ఇచ్చేవానికి ఎంతో ఆనందం కలగాలి. బలవంతపు దాతృత్వమనేది క్రైస్తవం కాదు. దాతృత్వానికి ఫలం ఏమిటి? దేవుడు నీకు ప్రశంసపత్రమిస్తాడా! నీ నెత్తిన కిరీటం పెడతాడా! అందరిచేత చప్పట్లుకొట్టిస్తాడా! ఇచ్చేవాడికి ప్రతిఫలాన్ని గూర్చిన ఆలోచన ఉండకూడదు. బహుమానం కోసం ఇవ్వడంకాదు. ఇచ్చేవాడికి బహుమానం ఉంటే అది వేరే సంగతి, క్రైస్తవ దాతృత్వంలో దాక్కున్న స్వార్ధం పోతేనే గాని దాతృత్వానందం మనకు కలుగదు. సజీవ విశ్వాసికి దాతృత్వం సహజాతీతం. స్పాంజి ఉంటుంది చూడండి, దాన్ని పిండితేనే గాని ఒక్క నీటి బొట్టు కూడా రాలదు. కొందరు క్రైస్తవులు ఎలా ఇస్తారో గుర్తించారా! మోషే ఒక రాయిని కొట్టాడు. అప్పుడు అందులో నుండి నీరు వచ్చింది. బోధకుడు వీరిని కొట్టి కొట్టి మొత్తుకొంటేనేగాని పదిరూపాయలు రావు. కాని క్రైస్తవులు తేనెటీగల్లాగా ఇవ్వాలి. వారి దాతృత్వం తేనెతెట్టె. తేనెను మనకివ్వడానికి అవి ఆరాటపడుతుంటాయి. ఇవ్వడం దానికెంతో సంతోషం. దాతృత్వపు చెయ్యిని దాతృత్వపు హృదయం కలిగించాలి. నీ హృదయం దాతృత్వ భావనతో నిండివుండక పోతే నీవు ఎంత యిచ్చినా దాతృత్వం కాదు. దేవుడు దానిని గుర్తించడు. మోకాళ్ళ మీదనే ఉండి లేవకుండా చెయ్యిచాపి ఇవ్వకుండా విశ్వాసులు చనిపోతే, పాదాలమీద నిలువబడి చెయ్యిచాచి ఇతరులకిచ్చేవాడు మంచిచావు చస్తాడు. కృత్రిమ భక్తి నశించునుగాక. ఆదికాండము 22:2 లో దేవుడు అబ్రాహాము దాతృత్వాన్ని పరిశీలించాడు. ఏదడిగినా అబ్రాహాము ఇస్తాడు. కాని అతని కొడుకునే ఇవ్వమంటే ఏమంటాడో చూడాలి అని దేవుడా పరీక్షపెట్టాడు. ప్రియ విశ్వాసులారా ఇది మనకు దాతృత్వ పరీక్ష. నీవు ఎక్కువగా దేనిని ప్రేమిస్తావో దానిని ప్రభువుకు ఇచ్చేయడానికి సిద్ధంగా ఉన్నావా! దానధర్మాలకు పుణ్యానికి క్రైస్తవ పరిబాషలో అర్ధం లేదు. అపో.కా. 20:24 పదిసార్లు చదువుకోండి. పౌలు ఏమన్నాడు. "నా ప్రాణము నాకెంతమాత్రము ప్రియమైనదిగా ఎంచకోవట్లేదు. నేను దేవుని కృపా సువార్తను గూర్చి సాక్ష్యమిస్తున్నాను. నా పరిచర్యను విజయవంతంగా ముగిస్తాను." మనం కూడా అదేమాట చెబుదాం దాతృత్వం వర్ధిల్లాలి. ఆమెన్.

క్రీస్తు నందు భవదీయుడు     మీ **ఆరార్కేమూర్తి**

# మనలో మాట


## క్రీస్తునందు మా ప్రియ పాఠకులకు

యేసుక్రీస్తు ప్రభువు వారి దివ్యనామమున అమెరికా నుండి మీ ప్రధాన సంపాదకులు, సంపాదకులు మీకు, శుభాకాంక్షలు తెలియచేస్తున్నారు.

గత మాసం 23న హైదరాబాదు నుండి బయల్దేరి లండన్‌లో ఒక రోజు ఆరార్కెగారి విశ్రాంతి కోసం ఆగాము. ప్రియ సోదరులు జాబెజ్ గారు, మిగతా సోదరులు మమ్మును ప్రేమతో ఆహ్వానించి ఆతిధ్యమిచ్చారు. 24న లండన్ లో బయల్దేరి 24 రాత్రికి వాషింగ్‌టన్ డి.సి చేరుకున్నాము. వెంటనే 25 వతేది వర్జినియా ఫ్యామిలి కాన్ఫరెన్స్ జరిగింది. ఈ ప్రాంతంలో ఉన్న అనేక తెలుగు కుటుంబాలు హాజరయ్యారు. దైవజనులు ఇంత ప్రయాణం చేసి కూడా మూడు సెషన్స్‌లో దేవుని వాక్యాన్ని అందించారు. ప్రియ దైవజనులు డా॥ చిగురుపాటి డేవిడ్ గారు, సోదరులు శామ్ పిల్లి గారు ఈ కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. మరిన్ని చిత్రాలను సెంటర్ పేజిలో చూడవచ్చు..ఓ వారం ఇక్కడే గడిపాము. సోదరులు శామ్ గారింట్లో ఉన్నాము. ఆ తరువాత పాస్టర్ ఎర్నెస్ట్‌పాల్ గారి ఫ్రీ మెథడిస్ట్ తెలుగు సంఘములో వాక్య పరిచర్య చేశాము. ఆ తరువాత మమ్మును సోదరులు వివిన్ ప్రసాద్‌గారు చేర్చుకున్నారు. ఓ రోజు వారింట్లో బస చేశాము. సోదరులు మనోజ్‌గారి గృహాన్ని దర్శించాము. అప్పటికప్పుడు ఏర్పాటు చేసిన రెండు రోజులు మీటింగ్‌లకు చాలామంది తెలుగువారు వచ్చి వాక్యాన్ని విన్నారు. ఈ కుటుంబాలన్ని మమ్మును ప్రేమతో చూచుకున్నారు. వాషింగ్‌టన్ డి.సి నుండి బయలుదేరి బోస్టన్‌కు వచ్చాము. సోదరులు సుజయ్‌గారు మాకెంతో సాయపడ్డారు. బోస్టన్‌లో సోదరులు ఏలీషా గారింట్లో అతిధిలుగా ఉన్నాము. నవంబర్ ఒకటో తేది ఈ ప్రాంతంలో తెలుగు వారికి ఓ రోజు కాన్ఫరెన్స్ జరిగింది. సోదరులు బెండిక్ట్ గారు, డాక్టర్. ఎర్నెస్ట్ గుల్లగారు, ఏలీషా గారు ఈ కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. అనేకమంది తెలుగు కుటుంబాల వారు వాక్యాన్ని విని ఎంతగానో దీవించబడ్డామని సాక్ష్యమిచ్చారు. డాక్టర్. ఎర్నెస్ట్ గారింట్లో ప్రార్ధన జరిగింది. కొందరు తెలుగువారు సమావేశమయ్యారు. వాక్యాన్ని విని ఆనందించారు. డాక్టర్ డానియెల్‌గారింట్లో బస చేశాము. వారి పాప శారా కోసం, అలాగే మరొక చిన్నబిడ్డ సాత్విక కోసం పాఠకులు ప్రత్యేకంగా ప్రార్ధించాలని మనవి చేస్తున్నాము. సోదరులు కిరణ్ సంపత్, వరుణ్ గృహాలను దర్శించి ప్రార్ధించాము. దేవుడు మంచి సమయాన్ని ప్రసాదించాడు. ప్రతి గృహంలో వాక్యముతో, ప్రార్ధనతో ప్రియులను బలపరిచాము. వారంతా సంతోషించారు. ఇక్కడ నుండి చికాగో బయలు దేరబోతున్నాము. మా కోసం పాఠకులంతా ప్రార్ధించాలని కోరుతున్నాము. అనేక ప్రాంతాలకు తెలుగు వారు రమ్మని ఆహ్వానిస్తున్నారు గాని సమయాభావం వల్ల అందరిని దర్శించలేకపోతున్నాము. ఇక్కడ వాతావరణం చాలా చల్లగా ఉంటున్నది. “ఎముకలు కొరకే చలి” అంటే ఏమిటో మా కర్ధమవుతున్నది !

(మిగతా పేజిలో)

ఈ మాసపు ప్రసంగము



# ధనము - హృదయము

ఆచార్య ఆరార్కే

**మత్తయి 6: 19-21 వరకూ యేసు చేసిన ప్రబోధ సారాంశం. ధనమూ మానవ హృదయమూ సహజీవనం చేస్తాయి. నీ ధనం వుండాల్సిన చోటే వుండాలి. లేకపోతే. నీ హృదయానికే ప్రమాదం.**

## దోచుకోలేని ధనం

ఆర్థిక సమస్యలతో నేడు మానవుడు తల మునకలవుతున్నాడు. పరలోకంలో ధనం దాచుకోవాలి. దాన్ని ఎవరూ దోచుకోలేరు. వెలుగు కలిగి ఆర్థిక సమస్యలకు మూలమేదో దాన్ని పరిష్కరించాలి. దేవునికీ, సిరికీ–ఇద్దరికీ సేవ చేయడం సుతరామూ పొసగదు. తిండి కంటే బతుకు గొప్పది. కూడు, గుడ్డ, నీడలే గాదు బతుకంటే. పరమ తండ్రి పోషించేటప్పుడు నీకింకా బెంగెందుకు? చింత అనేది విశ్వాసానికి ప్రబల శత్రువు. అల్ప విశ్వాసం అవిశ్వాసంతో సమానం. దేవుని రాజ్యాన్ని, అయన నీతిని మొట్టమొదట వెదికేవారికి భౌతికమైన అక్కరలు వాటంతట అవే తీరుతాయి. దేవుడు తీరుస్తాడు. ఏ రోజు కారోజు విశ్వాసపథంలో కొత్త అనుభవాలు పొందాలి.

## డబ్బుతో మన సంబంధం

మత్తయి 19:21 లోని యవకుణ్ణి ఒక్కసారి చూడండి. యేసు అంటున్నాడు –"వెళ్ళు– నీకున్నదంతా అమ్మి, బీదల కిచ్చెయ్యి – అప్పుడు పరలోకంలో నీకు ధనం సమకూడుతుంది. పరలోక ధనం లేకుండా నన్ను వెంబడించడం అసాధ్యం" డబ్బును పార లౌకిక ప్రయోజనాలకోసం వెచ్చించడం పరలోకంలో డబ్బును కూడబెట్టుకున్నట్టే. ఈ యువకుడికి యేసుకూ మధ్య డబ్బు అడ్డం వస్తోంది. డబ్బును వాడడంలో ఆధ్యాత్మిక విలువల్ను పాటించనివారు యేసు శిష్యులు కాలేరు, కారు. డబ్బుకూ నీకూ ఉన్న అనుబంధం ఎలాంటిదో జాగ్రత్తగా విశ్లేషించి, పరీక్షించి చూచుకోవాలి.

## ధనదాసులు

ధన ధాన్యాలను గురించిన నిర్దిష్టమైన వైఖరిని విశ్వాసులు అలవరచుకోవాలి. ఉన్నదేదో, దానితో, తృప్తి చెంది వుండాలి. ఈ వైఖరి దైవభక్తికి మంచి ఉజ్జీవ సాధనం కాగలదు. డబ్బును పరలోకానికి తీసుకపోలేము. ఈ డబ్బులు అక్కడ చెల్లవు.

అంచేత లేదే అని నిరుత్సాహ పడనక్కరలేదు. నేను ధనవంతుడిని అవుతాను అనే ఆశతో డబ్బు కూడ బెట్టే వాడు విషమ పరీక్షలకు గురి అవుతాడు. ధనాపేక్ష ఉరిలాగా గొంతుకు బిగుసుకుంటుంది. వెర్రికోరిక లూరుతాయి. హానికరమైన బాధలొస్తాయి. నష్టం నాశనం ముంచుకొస్తాయి. ధన వ్యామోహం అన్ని రకాల అరిష్టాలకు మూల కందం. డబ్బు కోసం కొందరు విశ్వాసం నుండి, సత్యం నుండి వైదొలగిపోయి, అనేక అగచాట్లకు గుర్రై, పాడైపొయ్యారు తెలుసా? విశ్వాసికి డబ్బు పోతే, ప్రాణం పోదు. అవిశ్వాసికి పోతుంది. నీతి న్యాయం. ప్రేమ ఓర్పు గలవారు, ధనదాసులు కాలేరు.

## పుచ్చుకోవటం కంటే....?

అ.కా. 20:35 లో యేసు ప్రభువు అన్నట్లు పౌలు ఉదహరించిన సూక్తి- పుచ్చుకోవడం కంటే యివ్వడమే ధన్యం. ఈ సూత్రం ఆర్థిక ఆరోగ్యానికి మూలమని చెప్పవచ్చు. అక్కరలో వున్న వ్యక్తికి యివ్వగలిగాను గదా అనే ఆనందం ఆత్మకు దివ్య సౌశీల్యాన్ని ఆపాదిస్తుంది. పొద్దస్తమానమూ పుచ్చుకుంటూ వుండి పోయేవాడి బ్రతుకు పుచ్చి పోతుంది. ఫలించదు. స్వార్థం అనే మాటలో అర్థం (డబ్బు) వుంది జాగ్రత్త.

## ఆధ్యాత్మిక యజ్ఞాలు.

2 కొరింథి 9:6 చిరస్మరణీయం. విస్తారంగా చల్లితే, విస్తారమైన పంట. దాతృత్వం విత్తనాలు చల్లే దివ్య వ్యాసంగం ఉపకారం, దానధర్మాలు. ఆధ్యాత్మిక యజ్ఞాలు.

## బీద విధవరాలి ఆదర్శం

ఒకసారి యేసు ప్రభువు బీద విధవరాలి రెండు పైసల కానుకను ఎంతో వుగ్గడించాడు. ఆమె అందరికంటె ఎక్కువ యిచ్చిందన్నాడు. అంటే ఆమె ఏమీ మిగుల్చుకోలేదని అర్థం. ఎవరు ఎంత తక్కువ మిగుల్చుకుంటే, దేవునికి అంత ఎక్కువ యిచ్చినట్లు అర్థం

## అప్పు చేస్తే అగచాట్లు

క్రైస్తవ దాతృత్వం దేవునికి యింపైనది- అంగీకారమైన యిష్టమైన యజ్ఞం. ప్రభువుకోసం యిస్తూ వుంటే, దేవుడు క్రీస్తు యేసులో వున్న ఐశ్వర్యం ప్రకారం మీ అక్కరలన్నీ తీరుస్తాడు. నీకున్న దానిలో నుండి నీ విచ్చినదెంత? అని కాదు, ఎంత తక్కువ మిగుల్చుకున్నావు అని ప్రభువు చూస్తున్నాడు. అయిందానికి, కాని దానికీ- అప్పులు చేసి, వాటిని తీర్చలేక అగచాట్లు పడే వ్యక్తి క్రైస్తవ నాయకుడు కాజాలడు. ఆ పదవికి అతడు తగడు.

## జక్కయ్య ఎంతిచ్చాడు?

క్రొత్త నిబంధన దాతృత్వం నియమాలేవో చెప్పమంటారా? మనమీ రోజున ఎంత

యివ్వాలి అని ఒకరు చెప్పాల్సిన పని లేదు. నీకు నీవే, నాకు నేనే నిర్ధారణ చేసుకోవాలి. జక్కయ్య గాధను స్మరించండి. అతడు రక్షణ పొందాక ఎంతిచ్చాడు? దశమ భాగమిచ్చాడా? కాదు. 50శాతం యిచ్చాడు. దాతృత్వానికి దశమాంశ నియమం యేసు ప్రభువు నిర్ధేశించి చెప్పలేదు. జక్కయ్య దశమ భాగమే యిచ్చి వుంటే, అంత గొప్ప ఆశీర్వాదం వచ్చి వుండేది కాదు. సగం బీదల కిచ్చాక నేను అన్యాక్రాంతంగా వసూలు చేసిన డబ్బుకు నాలుగు రెట్లు ఇచ్చేస్తానన్నాడు. అంటే మొత్తం నాలుగు వందల శాతం చెల్లించాడు.

ఇవ్వడం స్వచ్ఛందమైన సత్క్రియ, ప్రేమతో, కృతజ్ఞతతో యివ్వాలి. ధర్మశాస్త్రపు ఒత్తిడి ఇందులో ఏ మాత్రమూ లేదు. పోనీ, ఇది చెప్పండి–యేసు ఎంతిచ్చాడు ? ఆయన తనను తాను పూర్తిగా యిచ్చి వేసుకున్నాడు. 2 కొరింధి 8:9 మరపురాని హితవు. ప్రభువైన యేసుక్రీస్తు కృప మీకు తెలుసు గదా! ఆయన ధనవంతుడైనా, మీ కోసం దరిద్రుడయ్యాడు. ఆయన దరిద్రం వల్ల మీరు ధనవంతులు కావాలనే ఆయన వుద్దేశ్యం.

ఎంతివ్వాలి అనేది దేవునికీ, నీకూ మధ్య జరగాల్సిన తీర్మానం. ఎంతిస్తే అంతే పరిమాణంలో దీవెన. కృతజ్ఞత గల హృదయంలో నుంచి వెలువడే స్వచ్ఛంద తీర్మానమే దాతృత్వం.

## ప్రేమ

సణగకుండా ధారాళంగా యివ్వాలి. ఆధ్యాత్మిక ఆశీర్వాదాలకు దాతృత్వమే పునాది. మత్తయి 25 వ అధ్యాయంలో రాజ్యం వచ్చినపుడు క్రీస్తు లోకంలోని జాతులను వేరుపరుస్తాడు. తీర్పు దేనిపై ఆధారపడి చెప్పిందంటారు? ఇతరుల అక్కరలను వారెలా తీర్చారు. అనేది తీర్పుకు ఆధారం. పరిశీలించి చూడండి. సోదరుడు అక్కరలో వుండగా అతడి మీద జాలి చూపని వానిలో దేవుని ప్రేమ ఎలావుంటుంది? మాటతో భాషతో గాక క్రియతో సత్యంతో ప్రేమ చూపాలి. దాతృత్వానికి ప్రేమ దివ్య ప్రేరణ. పరస్పర ప్రేమ దాతృత్వాన్ని ప్రోత్సహిస్తుంది. క్రైస్తవ ప్రేమ, భావన కాదు. యేసుక్రీస్తు సిలువ మీద చూపిన ప్రేమ క్రియాత్మకం.

## మూడు అంతస్తులు

దాతృత్వంలో మూడు అంతస్తులున్నాయి. దశమ భాగం–యిది పాత నిబంధనలో కనిష్ఠ పరిమాణం. రెండోది వర్ధిల్లిన కొలది యివ్వడం. మూడోది శక్తికి మించి యివ్వడం. మాసిదోనియ వారు ఉత్తమ శ్రేణికి చెందిన దాతలని పౌలు శ్లాఘించాడు.

సోదరీ సోదరులారా! క్రైస్తవ నాయకులారా ! దాతృత్వపు కృపలో వర్ధిల్లండి – దైవాశీస్సులు.

# మంచి తెలుగు నేర్చుకోండి

# గ్రీకు నేర్చుకోండి

ఆరార్కె

1. **ఎదుర్కొను** అంటే పోరాటాన్ని సూచిస్తుంది. **ఎదురువెళ్ళు** లేదా **కలుసుకొను** అనే పదాన్ని వాడాలి.

ఉదా: యేసుప్రభువును మధ్యాకాశములో ఎదుర్కొంటాము, అనేకంటే కలుసుకుంటాం అంటే బాగుంటుంది.

2. **ప్రేమామయుడు** అనవద్దు. **ప్రేమమయుడు** అంటే చాలు.

3. **ఆశ** అనాలి గాని **ఆష** అని రాయకూడదు. **ప్రకాశ్** అనాలిగాని **ప్రకాష్** అనకూడదు.

4. **పొందు** అనే మాటను సందర్భశుద్ధి లేకుండ వాడకండి. **పొందుకొను** అనేమాట వాడకపోతే మంచిది.

5. వ్యావహారికాన్ని గ్రాంధికాన్ని కలగలుపు చేయకండి. **జన్మించితేనే** గాని అనకండి. **జన్మిస్తేనే** గాని అనండి.

7. **సాతాను** అనకండి. అది ఒక కులం పేరు. **సైతాను** అనండి.

8. యాకోబు 1:4 లో **అనూనాంగులు** అనే కంటే **సమగ్రమైన వారు** అంటే బాగంటుంది.

9. **సతీమణి** అనకండి. ఈ మాటకు అర్థం అనేకమంది సతులలో శ్రేష్ఠమైనది. **భార్య** అనండి. **సోదరీమణులు** అంటే అర్థం సరిపోతుంది. లేకపోతే అపార్థానికి గురవుతుంది.

## మత్తయి 3:2

బాప్తిస్మమిచ్చే యోహాను వచ్చి పరలోకరాజ్యము సమీపించి ఉన్నది. మారుమనస్సు పొందండి అని యూదయ అరణ్యంలో ప్రకటిస్తున్నాడు. పశ్చాత్తాపం అనేది గ్రీకు బాషలో **"మెటనోయియో". మెట** అంటే 'తరువాత' **నోయియో** అంటే 'ఆలోచన'. పశ్చాత్తాపము ఒక వ్యక్తి మనస్సు మారిన తరువాత కలిగే ఫలితం. పశ్చాత్తప్తుడైన వ్యక్తి ఉద్దేశ్యం, లక్ష్యం, ధ్యేయం అన్నీ మారిపోతాయి. అతని తలంపు, ఆలోచన, అన్నీ పరివర్తన చెందుతాయి. గ్రీకు మాటకు సరైన తెలుగుమాట 'పశ్చాత్తాపం'. నిజంగా మారుమనస్సు అనేది పశ్చాత్తాపానికి ఫలితం. **మెటనోయియో** అంటే నీ జీవిత గమనం మారటం. నీ దృక్పథం పూర్తిగా మారిపోతుంది. అనగా యేసుక్రీస్తు మనస్సు అలవడుతుంది. నీవు మనస్సు మార్చుకోవటం కాదు. పరిశుద్ధాత్మ నీ మనస్సును యేసు మనస్సుకు అనుగుణంగా మారుస్తాడు. క్రైస్తవ సోదరీ సోదరులు మారుమనస్సు అనే మాటను తేలికగా వాడకండి. ఇందులో ఒక్క మనస్సేకాదు. జీవితమంతా క్రియలతో సహా మారిపోతుంది. అదే **మెటనోయియో**.



# డబ్బు - డబ్బు

డా॥ దేవసహాయం

## ప్రసంగి 5:10-17

“డబ్బును ఆశించేవాడు, ఎంత డబ్బున్నా తృప్తి పడడు. డబ్బు ఎక్కువగా ఉండటం చేత సంతోషం ఉంటుందనుకోవటం బుద్ధిహీనత. ఆస్తి ఎక్కువైతే దాన్ని తినేవారూ ఎక్కువవుతారు. ఎంత సంపాదించినా ఆస్తిపరుడు తన ఆస్తి కన్నులారా చూచుకోవటం తప్ప, అనుభవించలేడు.

“శ్రమజీవి కొంచెం తిన్నా, చాలినంత తిన్నా, హాయిగా, ఏ కలతాలేకుండా నిద్రపోతాడు. ఐశ్వర్యం ఆస్తిపరుడికి నిద్ర పట్టనియ్యదు.”

మరో దుఃఖకరమైన విషయం ప్రతిచోటా చూచాను. ఆస్తిపరుడు ఆస్తి దాచుకొని, తనకు తానే హాని తెచ్చుకుంటాడు. ఏదో విపత్తు సంభవిస్తే, కనీసం తన పిల్లలను పోషించుకోటానికి కూడా ఏమీ లేకుండా, అంతా హటాత్తుగా హరించుకుపోతుంది. తల్లి గర్భంనుండి నగ్న శరీరిగా వచ్చాడు. అలాగే పోతాడు. తను కష్టపడి సంపాదించుకొన్నదేదీ తనతో రాదు. అతడు చేసిందంతా వృధా ప్రయాస. అతడికన్నీ చీకటిరోజులు. నిరాశ, బాధ, అసహ్యమే అతడికి మిగిలేవి.”

## 1 తిమోతి 6:10

“డబ్బుమీద ఆశ సమస్త కీడులకు మూలము డబ్బు సంపాదించే ప్రయత్నంలో విశ్వాసం నుండి వేరై అనేక భాధలతో వారిని వారే పొడుచుకొనిరి.”

ఓ మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన వ్యక్తిగా నాచిన్నతనంలో అనుకొనేవాడ్ని “డబ్బు ఎక్కువ ఉంటే సమస్యలన్నీ తీరిపోతాయి” అని. “డబ్బుంటే కొండమీద కోతైనా దిగి వస్తుందనేది.” లోకోక్తి. కొండమీద కోతి దిగి రావడం ఎలా ఉన్నా, సమస్యలన్నీ తీరిపోతాయి, అనేది సున్నా. దైవజనుల అనుభవం, దేవుని వాక్యం ‘డబ్బు ద్వారా వచ్చే సమస్యలెన్నో’ ఉన్నాయని మనకు నేర్పుతాయి.

ధనవంతుడు, దరిద్రుని కంటే ఏమంత సంతోషంగా ఉన్నాడు గనుక! చదివిన లేఖన భాగం ప్రసంగి 5:10-17 లో నుండి, విస్తారమైన ఆస్తి అన్ని సమస్యలను ఎలా పరిష్కరించలేదో 5 విషయాలు గమనించగోర్తాను.

1) 10వ వచనం. డబ్బు మనిషికి తృప్తినివ్వలేదు. డబ్బును ప్రేమించే వ్యక్తి అత్యాశాపరుడై ఎంత సంపాదించినా తృప్తి లేక ఉంటాడు.

2) 11,12వ వచనాలలో ఆస్తి ఎక్కువవుతుంటే, డబ్బుమీద ప్రేమతో ఆస్తిపరుణ్ని ఆశ్రయించే వారు ఎక్కువవుతారు. "ఎప్పుడు సంపద కల్గిన అప్పుడు బంధువులు వత్తురది ఎట్లనన్" అని రాసిన సుమతీ శతకం కవి, ప్రసంగి గ్రంథం చదివాడేమో! ఈ బంధువులు రాబందులు. ఫలితంగా అతడు ప్రశాంతంగా నిద్రపోలేడు.

3) 13వ వచనం. ఆస్తిపరుడు, ఆస్తినిబట్టి తనకుతానే హాని కొని తెచ్చుకుంటాడు.

4) 14వ వచనం. ఏదైనా విపత్తు సంభవిస్తే తన ఆస్తి అంతా హరించుకుపోతుంది. ఫలితంగా పిచ్చోడై పోతాడు.

5) 15వ వచనం. ఈ లోకాన్ని విడిచి వెళ్ళేటప్పుడు మనతో మనం సంపాదించిన ఆస్తి తీసుకెళ్ళలేం. "తల్లి గర్భము నుండి ధనము తేడెవ్వడు. వెళ్ళిపోవునపుడు వెంటరాదు!" అన్నాడు ఓ కవి.

ఆస్తిపరుడై ఉంటే సకల సౌఖ్యాలలో నివసించవచ్చు. పేదరికం ఉండకపోవచ్చు. అంతేకాని డబ్బు అన్ని సమస్యలకు పరిష్కారం కానేకాదు. అంచేత క్రైస్తవ విశ్వాసులు డబ్బు విస్తారంగా సంపాదించాలనే స్వార్థపూరిత కోరిక కలిగి ఉండకూడదు. భక్త పౌలువలె మనం కూడా "సంతుష్టి సహితమైన దైవభక్తి అంటే వున్న దానితో తృప్తి చెందే దైవభక్తి గొప్ప లాభం" (1తిమోతి 6:6)

ఒకవేళ డబ్బు సంపాదనే నీ జీవిత ముఖ్యఉద్దేశం అయితే, దాని ప్రభావం నీ మనస్సాక్షిని నొక్కి పట్టేసి నిన్ను 'డబ్బుకు గులాము'ను చేస్తుంది. తద్వారా నీ జీవితంలో ఎంతో బాధ.

ఓ మాట! నీవు చాలా గొప్ప వాడివిగా అనుకోవాలి అంటే కేవలం డబ్బుతో కొనలేనివి ఎన్నో నీకున్నాయి. వాటిని లెక్కించు!

సహజంగా మనం, ఎప్పుడూ మనకున్న దానికంటే ఎక్కువ కలగియుండాలని కోరతాం. కాని మహాజ్ఞానియైన సొలొమోను అది వ్యర్థం అంటున్నాడు. ధనవంతులుగా వుండటం తప్పని కాదుకాని, డబ్బుని గురించి ఆశ అనేకమైన పాపాలను చేసేటట్టు చేస్తుంది. నీ ఆర్థిక స్థితిగతులు ఏమైనప్పటికి, నీవు సంతోషంగా ఉండాలంటే డబ్బుమీద ఆధారపడక దేవునిపై ఆధారపడి నీకున్న దాన్ని ప్రభువు కోసం వినియోగించు.

## నిత్యజీవం

మార్కు శుభవార్త 10:17-27 వచనాలలో ఓ యువకుని చూస్తున్నాం. ఇతను ఆస్తిపరుడు. నిత్యజీవం పొందాలనే

ఆశగలవాడు. ధర్మశాస్త్రాన్ని అక్షరాలా నెరవేరుస్తున్నాననే 'గర్వం' గలవాడు. యేసుప్రభువు ప్రేమతో, అతని అహంభావ హృదయాన్ని పగులగొట్టి, వాస్తవమైన ఉద్దేశాన్ని తెలిపాడు. "నీకున్న దంతా అమ్మి బీదల కిమ్ము". ఈ యువకుణ్ని నిత్యజీవానికి వేరు చేసేది డబ్బు ఆశ. డబ్బు ద్వారా అహంభావం. డంబంగా అన్నీ చేస్తున్నానని చెప్పుకున్న అతను ఇప్పుడు మొదటి ఆజ్ఞను పాటించలేకపోయాడు. "దేవుడి కంటే ముఖ్యంగా ఏదీ వుండకూడదు". (నిర్గమకాం. 20:3,4)

తనకు కొదువగావున్న ఒక్కదాన్ని నెరవేర్చ లేకపోయాడు. 'ఏం చేయగలనా?' అనే ఆశతో వచ్చాడు. తను ఏం చేయలేడో అది చూచాక వెళ్ళి పోయాడు. అడ్డు వచ్చిందేమిటి? డబ్బు మీద ఆశ.'

ప్రియ పాఠకా ! నీకూ, దేవునికి ఏం అడ్డం వస్తుంది?

'ఒకడు లోకాన్నంతా సంపాదించుకొని తన ఆత్మను పోగొట్టుకొంటే వానికేం ప్రయోజనం'. (మార్కు 8:36)

## ధనం దాచి పెట్టడం దేనికి?

లూకా శుభవార్త 12:16-21 లో మరో ఆస్తిపరుణ్ని చూస్తాం. యేసు ప్రభువు చెప్పిన ఉపమానాలలో ఈ వ్యక్తి తను దాచుకొన్నది అనుభవించకుండానే గతించాడు.

వృద్ధాప్యం కోసం, చనిపోక ముందు కావాల్సిన అవసరాల కోసం డబ్బు కొంత దాచుకోవడం మంచిదే! కాని చనిపోయాక జరిగే విషయాలను నిర్లక్ష్యం చేయటం ప్రమాదకరం!

అవసరతలో ఉన్న వారికి సాయం చేయకుండా నీవు ఆస్తిపరుడవు కావాలని సంపాదిస్తే, నిత్యత్వంలోకి వట్టి చేతుల్తో వెడతావు. నీవు డబ్బు ఎందుకు దాస్తావు? నీ వృద్ధాప్యం కోసమా? వెలగల వస్తువులు కొనడానికా? భద్రత (క్షేమం) కోసమా? భూసంబంధమైన విషయాలకు మించి ఆలోచించాలని యేసుప్రభువు వారి ఉపదేశం. నీ తోటి వ్యక్తికి ఏమైనా సాయం చేస్తున్నావా? ఈ రోజున ఎందరో గ్రామ సువార్తికులు రోజంతా సువార్త ప్రకటించి రాత్రికి ఆకలి కడుపుతో పడుకొనే వారున్నారు! సరైన బట్టలు లేక సువార్త ప్రకటించే సువార్తికులున్నారు! వారి కోసం ప్రార్థించి, చేయూత నివ్వు. "నా వెండి కనకంబు, నాతండ్రి గైకొనుము" అంటూ పాడుతాం. కాని చందా పెట్టెలో వేసేది 'చిల్లర పైసలు' మాత్రమే.

దేవుని సేవకు యిచ్చేటపుడు 10రు. ఎంతో విలువకలది. అదే పదిరూపాయిలతో బజారు కెళ్ళేటప్పుడు అది ఎంతో తక్కువ.

దేవుడు మనికిచ్చిన డబ్బును మనం సరైన విధంగా వినియోగించే జ్ఞానాన్ని, మనకనుగ్రహించును గాక!

# రానున్న క్రిస్మసు శుభవేళలో ......

మా ప్రియ పాఠకుల ప్రార్ధనలు. సహకారముతో ప్రతీ క్రిస్మస్ శుభసందర్భంగా పేదలకు క్రిస్మసు విందు, చలికి దుప్పట్లు ఇస్తున్నట్టుగా ఈ సంవత్సరం కూడా ఈ సాంఘిక సేవ జరిగించాలని ఆశిస్తున్నాము. స్పందన ఆధ్యాత్మిక కుటుంబములో సభ్యులైన ప్రతీ ఒక్కరూ ఈ సేవలో సహకరించాలని కోరుతున్నాము

2007 క్రిస్మసు పండుగ రోజు రాత్రి జరిగిన పేదలకు క్రిస్మసు విందు, చలికి దప్పట్లు పంచే కార్యక్రమము ఎంతో సంతృప్తినిచ్చింది. రోడ్డు ప్రక్కన కనీసం కప్పుకోవటానికి దుప్పటి లేని వారికి దుప్పట్లు పంచుతూ, మంచి భోజనాలు అందజేస్తూ వెడుతూ ఉన్నాము. రోడ్లపై చలికి కాళ్ళుచేతులు ముడుచుకుని పడుకుని ఉన్న కొందరు కనిపించిగానే వారికి, ఒకొక్కరికి, ఓ దుప్పటి, ఓ చికెన్ బిర్యాని ప్యాకెట్టు అందించాము. అనేకమంది ఈ భోజనాన్ని సంతోషంతో ఆరగించటం మాకెంతో సంతృప్తినిచ్చింది. ఆ దుప్పట్లు తీసుకొని వారు ఆనందంతో వాటిని కప్పుకున్నారు. మనకు ప్రత్యుపకారం చేయలేని ఇలాంటివారికి సేవచేసే భాగ్యాన్ని ప్రభువు ప్రసాదించినందుకు కన్నీటితో ప్రభువును స్తుతించాము. స్పందన పరిచర్యలలో ఇలాంటి అనేక వందల మందికి సాయం చేయటానికి ప్రభువు కృప చూపారు. ఈ సంవత్సరం కూడా 1500 బిర్యాని ప్యాకెట్లు చేయాలని, 750 దుప్పట్లు కొనాలని ఆశిస్తూ ప్రార్థిస్తున్నాము. ఈ పరిచర్య చేయుటకు వేలరూపాయలు ఖర్చు అవుతాయి. మా ప్రియపాఠకులు ప్రాముఖ్యంగా ఈ పరిచర్యకోసం ప్రార్ధించండి. ఈ పరిచర్యలో మీ వంతు ఏమిటో ప్రభువును అడగండి. ప్రభువు మీకు ఏం చేయమని చెబితే అంతమేరకు ఈ సేవలో సహకరించండి. సమృద్ధి ఆశీస్సులు అనుభవించండి. దైవాశీస్సులు.

*(4వ పేజి తరువాత)*


**ప్రార్ధించండి.** :ఇండియా దేశంలో ఉన్న మా కుటుంబాల కోసం ప్రార్ధించండి. హైదారబాద్‌లో శ్రీమతి ఆరార్కేమూర్తి గారి కోసం, విజయవాడలో దేవ గారి కుటుంబము కోసం ప్రార్ధించండి. పరిచర్య కోసం ప్రార్ధించండి. వచ్చే నెలలో మరిన్ని వివరాలతో మిమ్ము కలుసుకుంటాము. మా కార్యక్రమాల వివరాలు కావాలని ఆశిస్తే మీరు కంప్యూటర్ వుపయోగించే వారు అయితే www.uecf.net ను గాని లేదా www. rrkmurthy.com అనే వెబ్‌ను గాని చూస్తే మీకు వివరాలు తెలుస్తాయి. అ విధంగా మా కోసం మీరు ప్రార్ధించవచ్చు. మాతో మీరు మాట్లాడాలని ఆశిస్తే **011 718 791 9972** అనే నంబరుకు ఇండియా నుండి ఫోన్ చేయవచ్చు, అయితే టైమ్ తేడాను గుర్తించాలి, మీకు రాత్రిలో మాకు పగలు దాదాపుగా పదకొండు గంటలు తేడా వుంటుంది. గమనించాలి.

క్రీస్తునందు పరిచర్యలో **ఆరార్కే & దేవ**

గొప్ప అవకాశం! త్వరపడండి!!

*ప్రకటించువారు పంపబడని యెడల ఎట్లు ప్రకటించుదురు ? [రోమా. 10: 15]*

# అనిల్ వరల్డ్ ఎవాంజలిజమ్



## ఫిషర్స్ ఆఫ్ మెన్ మిషన్ (FMM)

ప్రసిద్ధ బైబిల్ కళాశాలలో చేరి..
తర్ఫీదు పొందాలనే మీ కలల సాకారం కొరకు...

**AWE** వారు అందించు సహాయ సహకారం పొందండి

## పూర్తి కోర్సు కొరకు ఆర్థిక సహాయం

### ATA అనుబంధ బైబిల్ కళాశాలల్లో

**లభ్యమగు కోర్సులు**

Bachelor of Theology (B.Th.)
Master of divinity (M.Div.)
Master of Theology (M.Th.)

**అర్హతలు:**

నిజమైన రక్షణ అనుభవం
ఖచ్చితమైన సేవా పిలుపు
వయస్సు : 18 సం. - 30 సం.
ఆంగ్లభాషలో ప్రావీణ్యత
B.Th. కోసం ఇంటర్మీడియట్
M.Th. & M.Div కోసం డిగ్రీ

దరఖాస్తుల కొరకు :

**సెల్ :** +91. 94900.24970
**ఇ-మెయిల్ :** fmm@aweministries.org
**వెబ్‌సైట్ :** www.aweministries.org

ఫిషర్స్ ఆఫ్ మెన్ మిషన్
అనిల్ వరల్డ్ ఎవాంజలిజమ్
204 - డి బ్లాక్, ఆదిత్య ఎలైట్
కీర్తిలాల్ జ్యూవెలర్స్ లేన్
బేగమ్ పేట్, హైదరాబాద్ - 500016

దరఖాస్తులు చేరవలసిన
ఆఖరు తేది
డిశంబర్ 8, 2008

మహిళా స్పందన

# ప్రేమ స్వరూపియైన యేసు


శ్రీమతి లిల్లీ భాస్కర్

(గతసంచిక తరువాత)

ఇక్కడ మొదట వచ్చిన వారికి ఎలాంటి మనస్తత్వం ఉండకూడదని ఆశించారో ఆ మనస్తత్వాన్నే కనుపరచారు. దయతో మంచితనంతో ఆ భూస్వామి చేసిన పనిని చూచి వారు సణుగుకొన్నారు. ఆభూస్వామి చేసిన అన్యాయమేమి లేదు. ఇతరుల పట్ల ఆయన చూపే అనుగ్రహాన్ని చూచి అసూయపడి సణుగుకొన్న వారిపట్ల ప్రభువు సంతోషించడు. ఆయనలో నమ్మకముంచి, ఆయన మాటను బట్టి, ఆయన కోసం కష్టపడడానికి ఇష్టపడేవారు ప్రేమ, దయ, మంచితనం కృపతో ఆయన హృదయం నిండి ఉంటుందని తెల్సికోంటారు. స్వార్థం, అసూయ, దేవునితో పోరాడే మనస్సు గలవారు ఆయున హృదయాన్ని గ్రహించలేరు. ఈ ఉదాహరణలోని ముఖ్యాంశం దేవుని దగ్గరున్నవి దేవునివే. వాటితో తన కిష్టమొచ్చినట్లు ఆయన చేయగలడు. తన కిష్టమైనవారిపట్ల దయచూపించడానికి ఆయనకు స్వేచ్ఛాధికారాలున్నాయి.

అందుకే "విజ్ఞానము గల మనుష్యులారా నామాట ఆలకించుడి. దేవుడు అన్యాయం చేయుట అసంభవము సర్వశక్తుడు దుష్కార్యములు చేయుట అసంభవము. నరుల క్రియలకు తగినట్టుగా ఫలము ఆయన వారికిచ్చును. అందరికి వారివారి మార్గములనుబట్టి వారికి ఫలమిచ్చును. దేవుడు ఏ మాత్రము దుష్కార్యములు చేయుట అసంభవము. నరుల క్రియలకు తగినట్టుగా ఫలము ఆయన వారికిచ్చును. అందరికి వారివారి మార్గములనుబట్టి వారికిఫలమిచ్చును. దేవుడు ఏమాత్రము దుష్కార్యములు చేయడు. సర్వశక్తుడు న్యాయం తప్పడని యదార్థవంతుడు, న్యాయవంతుడు, దేవుని యందు భయభక్తులు కలిగిన యోబు (34:10-12) చెప్పినది మనము గ్రహించాలి.

ప్రియులారా ఆఖరిగా దేవుని ప్రేమను మరొకసారి జ్ఞాపకము చేసికొందామా - దేవుడు లోకమును ఎంతోప్రేమించెను. ఆయన తన అద్వితీయ (only son) కుమారునియందు

విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను (యోహాను 3:16) (1 యోహాను 4:9) జీవగ్రంథమంతటికిది శుభప్రాణ ప్రదమైన వచనము. ఎందుకనగా పాపులము, బలహీనులము, భక్తిహీనులము, శత్రువులమైయుండగా నిరుపేదలమైన మనకొరకు రిక్తునిగా, దాసునిగా తన ప్రియకుమారుని లోకానికి పంపి, పాపములచే దారి తప్పిపోతున్న మనపట్ల జాలి చూపి తన కుమారుని ప్రాణాల్ని అర్పించుట ద్వారా మనల్ని ఎంతగా ప్రేమించాడో తెలియుచున్నది కదూ. మనము మంచివారమని, తన ప్రేమకు అర్హులమని మనల్ని ప్రేమించుట లేదు గాని ఆయన ప్రేమమయుడు కాబట్టే మనల్ని ప్రేమిస్తున్నాడు. ఆయన ప్రేమ మాటల్లోనే కాదు క్రియల్లో కూడ కనిపిస్తుంది. ఆయన ప్రేమ ఒక దేశానికి జాతికి మాత్రమే పరిమితం కాదు గాని లోకంలోని మానవాళి అంతటిని అంతము వరకు ప్రేమించెను. (యోహాను 13:1) (1యోహాను 2:2) ఈలోకంలో క్రీస్తుని పోలిన వారు గాని ఆయన ప్రేమకు సాటియైనవారు గాని ఎవరూ లేరు. ఇక ఉండబోరు. ఎందుకంటే అనేకమంది కుమారులలో ఒకర్ని ఇవ్వలేదు. తన ఏకైక కుమారుని బలి ఇచ్చుట ద్వారా ఆప్రేమను ఋజువు చేసెను. తన తండ్రి చిత్తము నెరవేర్చుటకై పాపులమైన మనకొరకు తన ప్రాణాల్ని అర్పించుటకే మాత్రం వెనకాడలేదు. తన ప్రేమను గూర్చి సందేహానికి తావులేకుండా అద్భుతమైన రీతిలో చూపాడు గనుక ఆప్రేమను మనము శంకించకూడదు.

"ప్రేమ" ఆయనతో ఏఏ కార్యాలు చేయించిందో శిష్యుడైన యోహాను వివరముగా మనకు తెలియచేసెను. మనము కూడ సాటి విశ్వాసుల కోసం మరణించేందుకైనా సిద్ధంగా ఉండాలనేదే దేవుడు మనముందుంచిన ఆదర్శం. ఆయన మరణించే ముందురోజు రాత్రి కూడ "మీరు ఒకరి నొకరు ప్రేమించు కోవాల్సిందని" విన్నవించుకోలేదు. సలహా ఇవ్వలేదు గాని ఆజ్ఞ ఇచ్చాడు. ఈ ఆజ్ఞనే మూడు సార్లు నొక్కి చెప్పినట్లు చూస్తున్నాము.

ప్రియులారా మనము జ్ఞాపకం ఉంచుకోవల్సిందేమంటే పూర్వకాలమందున్న అనేక దైవ సేవకుల కొరకు రక్తము చిందించి యేసయ్య యుగాంతమందున్న నీకొరకు నాకొరకు కూడ తన అమూల్యమైన రక్తం చిందించి ప్రాణాలర్పించాడు. యేసుని రక్షకునిగా అంగీకరించి ఆయన చిత్తాన్ని నేరవేర్చిన బిడ్డలందరికి రెండువేల ఏడు సంవత్సరాలు గతించినప్పటికి ఈదినమే నీవు ఆయన్ని నీ సొంత రక్షకునిగా ఒప్పుకొంటే నిన్నూ ఆయన రాజ్యానికి వారసులుగా చేస్తాడని జ్ఞాపకముంచుకొని ఆయనిచ్చిన ఆజ్ఞను పాటిద్దామా ?

ప్రభువు మనలను దీవించును గాక!




ఆచార్య ఆరార్కే, డా॥ దేవ గార్ల వాక్య పరిచర్య



డా॥ చిగురుపాటి



బ్రదర్. శామ్ పిల్లి



బ్ర. డేవిడ్ కోమానాపల్లి



గానం చేస్తున్న సహోదరిలు



క్వయర్‌తో బ్రదర్. సుదాకర్ చిక్కాల




కాన్ఫెరన్స్‌కు హాజరైన ప్రజలు



క్వయర్



చిన్నపిల్లల పరిచర్యలు




చిన్నపిల్లల పరిచర్యలు



బ్ర. శామ్, బ్ర. ప్రసాదు, డా॥చిగురుపాటి గార్లు



బ్ర. శామ్ పిల్లిగారి కుటుంబం



ఆరార్కేదేవ గారితో ప్రముఖ సేవకులు
బ్ర.బి.జె.పాల్‌గారు



క్రిస్టోఫర్, క్లెమెంత్ దంపతులు



ఆరార్కే గారితో డా.చిగురుపాటి,
బ్ర.ప్రసాదుగార్లు



ఆరార్కే గారితో మన్నే కుటుంబం



ఆరార్కే గారికి అమెరికా ఆహ్వానం పంపిన
సోదరులు జాషువా దంపతులు




ఆరార్కేదేవ గారితో
బ్ర.క్రిస్టోఫర్ గారు, ఇతరులు



ఆరార్కే దేవ గారితో వెలుగు చానల్
అధినేత బ్ర. ఇశ్రా

# వర్జీనియా ఫ్యామిలి కాన్ఫెరన్స్‌లోని కొన్ని దృశ్యాలు



ఆరార్కే గారితో మనోజ్ గారి కుటుంబం

# వివాహవేదిక

## వరుని కోసం...

1) డి.టి.పి. ఆపరేటర్ మరియు కలర్ డిజైనర్‌గా జాబ్ చేస్తున్న ఐ.పి.సి. సంఘానికి చెంది విజయవాడలో నివసిస్తున్న 28 సం॥రాల వధువుకు చదువుకొని ఉద్యోగం చేయుచున్న 35 సం॥రాలలోపు వయస్సు కలిగి,5'6 ఎత్తు గల, విశ్వాసియైన వరుడు కావలెను. వివరాలకు సంప్రదించవలసిన నంబరు – **9396974647 (SVV-M-209)**

2) 35 సం॥రాల వయస్సు కలిగి విజయవాడలోని రమేష్ కార్డియాక్ రిసెర్చ్ సెంటర్‌లో పనిచేస్తున్న వధువుకు 40 సం॥లలోపు వయస్సు కలిగి 5'2 ఎత్తు కలిగి టీచర్ లేదా డాక్టర్‌గా చేస్తున్న వరుడు కావలెను. వివరాలకు సంప్రదించవలసిన రెఫరెన్స్ నంబరు – **SVV-M-210**

3) హైదరాబాద్‌లోని కాల్‌సెంటర్‌లో జాబ్ చేస్తున్న పెంతెకోస్తు సంఘానికి చెందిన 24 సం॥రాల వధువుకు పి.జి. గాని లేదా గవర్నమెంట్ ఉద్యోగము చేయుచున్న 30 సం॥రాల లోపు వయస్సు కలిగి 5'3 ఎత్తు, గవర్నమెంట్ లేదా ప్రైవేట్ ఉద్యోగం చేయుచున్న విశ్వాసియైన వరుడు కావలెను. వివరాలకు సంప్రదించవలసిన రెఫరెన్స్ నంబరు – **SVV-M-211**

4) కడపలో నివసిస్తున్న ఆర్.సి.యం సంఘానికి చెందిన 33 సం॥రాల వధువుకు సేవ చేయుచున్న లేదా సేవా మరియు ఉద్యోగము చేయుచున్న 35 సం॥లలోపు వయస్సు కలిగి 5'6 ఎత్తు కలిగిన వరుడు కావలెను. వివరాలకు సంప్రదించవలసిన నెంబర్ – **9440246263 (SVV-M-212)**

5) యం.సి. చదివి డిల్లీలో పి. హెచ్.డి. చదువుచున్న 26 సం॥రాల వధువుకు (నెల్లూరు) 30 సం॥రాల వయస్సు కలిగి, 5'8 ఎత్తు కలిగి పి.జి. క్లాస్ వన్ ఆఫీసర్‌గా చేస్తున్న విశ్వాసియైన వరుడు కావలెను. వివరాలకు సంప్రదించ వలసిన నెంబర్ – **(SVV-M-213)**

6) బి.టెక్ చదివి బెంగుళూరులో ఉద్యోగము చేయుచున్న, సి.యస్.ఐ సంఘానికి చెందిన 28 సం॥రాల వధువుకు 35 సం॥లలోపు వయస్సు కలిగి, 5'7 ఎత్తు, బి.టెక్ చదివిన విశ్వాసియైన వరుడు కావలెను. వివరాలకు సంప్రదించవలసిన నంబరు – 0891– 6536167 (**SVV-M-214)**

## వధువు కోసం...

1) 29 సం॥రాల వయస్సు. 5'5 ఎత్తు కలిగి,శ్రీ చైతన్య కాలేజీలో ఫిజిక్స్ లెక్చరర్‌గా పనిచేస్తున్న మరనాత విశ్వాస సమాజమునకు చెందిన వరునకు 26 సం॥లోపు వయస్సు, 5'2 ఎత్తు కలిగి, డిగ్రి లేదా బి.యిడి చేసిన వధువు కావలెను. వివరాలకు సంప్రదించ వలసిన రెఫరెన్స్ నంబరు – **SVV-F-583**

2) విశాఖపట్నంలో ఉద్యోగం చేయుచు నెలకు 12వేలు సంపాదిస్తున్న 30 సం॥ వయస్సు, 5'8 ఎత్తుగల లూథరన్ సంఘానికి చెందిన వరునకు అదే ప్రాంతంలో నివసిస్తున్న లేదా ఉద్యోగం చేయుచున్న 25 సం॥రాలలోపు వయస్సు, 5'2 ఎత్తు కలిగిన వధువు కావలెను వివరాలకు సంప్రదించ వలసిన రెఫరెన్స్ నంబరు - **SVV-F-584**

3) బి.యస్సీ మైక్రోబయాలజీ చదివి సూరత్‌లో సొంత సంస్థ నడుపుచున్న 27 సం॥రాల వయస్సు, 5'6 ఎత్తు కలిగి చౌదరి కులానికి చెందిన విశ్వాసియైన వరునకు అదే కులానికి చెందిన విశ్వాసియైన వధువు కావలెను. వివరాలకు సంప్రదించవలసిన నంబరు-9848672758 (**SVV-F-585**)

4) 30 సం॥రాల వయస్సు, 5'9 ఎత్తు కలిగి లండన్‌లో డాక్టర్‌గా పనిచేస్తున్న విశ్వాసియైన కమ్మ వరునకు విశ్వాసియైన వధువు కావలెను. వివరాలకు సంప్రదించ వలసిన నంబరు- 232812 (**SVV-F-586**)

**విశ్వాసుల కుటుంబాలలోని యువతీయువకులకు స్పందన వివాహవేదిక ఎంతగానో సహకరిస్తుంది. విశ్వాసులయిన తల్లిదండ్రులు, వధువు, వరుడు వివాహవేదికలో సభ్యులుగా చేరండి. మీకు అప్లికేషన్ పంపిస్తాము. దానిలో వివరాలన్నీ మాకు పంపటం వలన సరైన సంబంధాలు మీకు తెలియజేయటమే గాక ఈ యువతీయువకులందరికోసం ప్రత్యేక ప్రార్థనలు చేస్తాము. వివరాలకు ఈ రోజే సంప్రదించండి.**

**ఇప్పటి వరకు వివాహవేదిక అప్లికేషన్ పూర్తిచేసి పంపినవారు దయచేసి మిమ్మల్ని సంప్రదించవలసిన ఫోన్ నంబరు తప్పక ఇవ్వవలసినదిగా మనవి చేస్తున్నాము.**

## ఈ మాసపు పాట

మనసు చాటున
దాగిన కోరిక
తెలుసుకుంటే చాలు
అది నీకెంతో మేలు

యేసుకృపా సుమాలు

బతుకులు క్షుద్రం
ఆలోచనలు ఛిద్రం
యేసునందే నీ జీవితం
ఇహపరాలలో భద్రం

యేసుకృపా సుమాలు

జీవం జీవనం జీవితం
మూడూ యేసుకు సమర్పణ
భావం భాషా అభివ్యక్తి
అన్నీ యేసుకు నివేదన

యేసుకృపా సుమాలు



బాల స్పందన

# లండన్ బ్రిడ్జ్

పి. సురేశ్


**హాయ్** ఫ్రెండ్స్! బాగున్నారా! పిల్లలూ ఈ రోజు మనం ఒక మంచి కథను చెప్పుకొందామా! అదోక మహా పట్టణం. పేరు లండన్. ఆ మహా పట్టణంలో పెద్ద పెద్ద బిల్డింగ్‌లు, రోడ్లు ఉన్నాయి. అంతేకాదర్రా! ఒక పెద్దనది కూడా ఉంది. ఈ నదిపై పెద్ద పెద్ద పడవలు వెళుతూ ఉంటాయి. ఆ నదిపై ఒక పెద్ద వంతెన ఉంది. ఈ బ్రిడ్జి రెండు భాగాలుగా ఉండి నదికి అవతల ఒకటి ఇవతల ఒకటి పైకి నిలబడినట్లుగా ఉంటాయి. ఎప్పుడైతే ట్రైన్ వస్తుందని సమాచారం వస్తుందో వెంటనే అక్కడ వున్న వ్యక్తి స్విచ్ ఆన్ చేయగానే ఆ వంతెన రెండు భాగాలు కిందకు వచ్చి ఒక్కటై పోతుంది. అప్పుడు రైలు దానిమీద నుండి వెళుతుంది. రైలు వెళ్ళగానే మరల స్విచ్ ఆఫ్ చేయగానే రెండుభాగాలు వేరై పోతాయి. అప్పుడు నదిపై పెద్ద పడవలు బ్రిడ్జికి తగలకుండా వెళతాయి. సరే మరి! ఈ బ్రిడ్జి పైకి కిందకి వెళ్ళడానికి స్విచ్ వేయడానికి తీయడానికి అక్కడ వున్న వ్యక్తి పేరు జేమ్స్. ఈ జేమ్స్‌కు ఒక్కగానొక్క కొడుకు జాన్సన్. జాన్సన్ వాళ్ల డాడి డ్యూటికి వెళ్ళేటప్పుడు "డాడీ నేను కూడా మీతో వస్తాను. ఆ పెద్ద బ్రిడ్జి పైకి వెళ్లేటప్పుడు కిందకు వచ్చేటప్పుడు చూడాలని ఉంది."అని మారాం చేసేవాడు. వాళ్ల డాడీ "స్కూలుకి వెళ్లి బాగా చదువుకో. మీ స్కూలుకు సెలవురోజున వద్దువుగాని" అని చెప్పేవాడు.

ఒకరోజు జాన్సన్ స్కూలుకు సెలువు ఇచ్చారు. వాళ్ళమమ్మీతో "మమ్మీ ఈ రోజు డాడీతో వెళతానని" చెప్పాడు. వాళ్ల మమ్మీ "సరే వెళ్దువుగాని నేను డాడీకి చెపుతాను నీవు అక్కడ అల్లరి చేయకుండా డాడీ చెప్పినట్లు వినాలి." అని జాన్సన్‌ని వాళ్ల డాడీతో పంపింది. జాన్సన్‌కు మనస్సులో చాలా సంతోషంగా ఉంది. వెళుతూ ఉండగా దారిలో వాళ్ళ డాడీని బ్రిడ్జి గురించి అనేక ప్రశ్నలు వేయసాగాడు. అలా మాట్లాడుతూ ఇద్దరు బ్రిడ్జి దగ్గరకు చేరుకున్నారు. వెళ్లిన దగ్గర నుండి వాళ్లడాడీని జాన్సన్ "ఇంకా రైలు రావడంలేదేమిటి. ఎప్పుడు వస్తుంది. ఎప్పుడు బ్రిడ్జి కిందకు వస్తుంది డాడీ." అని అడగడం మొదలుపెట్టాడు. "మరి కొద్ది సేపట్లో వస్తుంది." అని చెప్పాడు. కొద్ది సేపట్లో రైలు వస్తున్న సమాచారం జాన్సన్ వాళ్ళ డాడీకి ఫోనుద్వారా రానే వచ్చింది. వెంటనే జాన్సన్‌ను వెంటబెట్టుకొని

ఆ స్విచ్ ఉన్న మెషిన్ రూములోనికి తీసికొని వెళ్లాడు. జాన్సన్ ఆ రూములోనికి వెళ్లగానే అక్కడ కిందగా పెద్ద మెషిన్స్ పెద్ద పెద్ద చక్రాలు గమనించి "అమ్మో ఎంత పెద్ద చక్రాలో " అని కిందకు చూసి ఆశ్చర్యంతో అన్నాడు. జాన్సన్ వాళ్ళ డాడీ "ఇప్పుడు స్విచ్ వేయగానే ఆ పెద్ద చక్రాలు తిరుగుతూ బ్రిడ్జిని కిందకు తీసుకువస్తాయి." అంటూ జాన్సన్‌ను తీసుకొని ఇంకొంచెం ముందుకు వెళ్లి అక్కడ ఉన్న స్విచ్ వేశాడు. అంతే పెద్దశబ్దంతో అక్కడ ఉన్న మెషిన్ అంతా పనిచేస్తూ ఆ చక్రాలు తిరుగుతూ ఉంటుంటే బ్రిడ్జి నిదానంగా క్రిందకు వస్తూ ఉంది. ఇదంతా జాగ్రత్తగా గమనిస్తూ చూస్తున్న జాన్సన్‌కు పట్టలేనంత సంతోషం కలిగింది. అన్ని పరీక్షగా గమనిస్తూ వాళ్ళ డాడీతో వెనుకగా ఆ రూములోనుండి బయటకు రాసాగాడు. వస్తూ అక్కడ రెండు చక్రాలు తిరుగుతూ వాటి పళ్లతో ఒకదానితో ఒకటి మధ్యలో కలుసుకొని, శబ్దం రావడం చూసి అక్కడ క్రిందకు చూస్తూ ఆగిపోయాడు. ఇంకా ముందుకు వెళ్లి వంగి ఆసక్తితో చూడసాగాడు. ఇంతలో "కూ.."అంటూ రైలు వస్తున్న శబ్దం వినబడింది. వెంటనే బయటకు రావడానికి అక్కడనుండి తిరుగుతూ ఉండగా జాన్సన్ కాలుజారి "డాడీ..."అని బిగ్గరగా అరుస్తూ కిందకు వెళ్లిపోసాగాడు. కింద తిరుగుతూ ఉన్న పెద్ద చక్రంపై పడిపోయాడు. ఇంతలో జాన్సన్ వాళ్ల డాడీ జాన్సన్ కేక విని "జాన్సన్.. " అంటూ పరుగు పరుగున వెనక్కి వచ్చాడు.

ఇంతలోనే జాన్సన్ రెండు చక్రాల పళ్ళ మధ్యకు దగ్గరగా వెళ్లిపోయాడు. అది చూసి వెంటనే మెషిన్ స్విచ్ ఆఫ్ చేయాడానికి జాన్సన్ వాళ్ళ డాడీ అటు వెళ్ళబోతుండగా రైలు "కూ..." అని సైరన్ వేస్తూ బ్రిడ్జి దగ్గరకు వచ్చేస్తుంది. ఇప్పుడు స్విచ్ ఆఫ్ చేస్తే బ్రిడ్జి చివరలో కలుసుకొవడం నిలిచిపోయి, రైలు తిరగబడి నదిలో పడి అందులో ఉన్న వేలమంది ప్రజలు చనిపోతారు. "డాడీ. నన్ను రక్షించు. నాకు భయమేస్తుంది. డాడీ.. చక్రాలు నన్ను నలిపేస్తాయి త్వరగా నన్ను తీసేయ్" అంటూ కింద నుండి జాన్సన్ గట్టిగా కేకలు వేస్తున్నాడు. తండ్రి ఏమిచేయలేని పరిస్థితిలో తన ఒక్కగానొక్క కొడుకు ప్రాణంకంటే అనేక వేలమంది ప్రాణాలు ముఖ్యమని తన కొడుకు వైపు కన్నీరు విడుస్తూ చూస్తూ ఉండిపోయాడు. గట్టిగా ఏడుస్తూ "డాడీ.. డాడీ.." అంటూ ఆ రెండు చక్రాల మధ్యలోనికి జాన్సన్ పూర్తిగా వెళ్లిపోయాడు. ఆ చక్రాలనుండి రక్తం దారగా పడుతుంది. శ్యామ్ శరీరమంతా నలిగి మాంసపు ముద్దలై చెల్లాచెదురైపోయింది.

మన ప్రభువైన యేసుక్రీస్తు మనందరిని రక్షించడానికి అటువంటి మరణాన్ని పొందారు. తండ్రి, యేసును సిలువలో ఆ ఘోరశిక్షకు మనందరి నిమిత్తమై అప్పగించాడు. పిల్లలూ యేసయ్య సిలువలో ఎందుకు చనిపోయాడో ఇప్పుడు మీకు అర్ధమయ్యిందా! యేసు చనిపోకపోతే మనందరం చనిపోవలసి ఉండేది.




# బైబిల్‌లోని పేర్లు వాటి అర్థాలు

**అదుమ్మీము** = ఎఱ్ఱమన్ను : లేదా ఎఱ్ఱని స్థలములు. యూదా గోత్రస్థానమునకును బెన్యామీను గోత్రస్వాస్థ్యమునకును మధ్య నున్న కొండప్రదేశము – యెహో 15 : 7; 18 : 17

**అదుల్లామీయుడు** = అదుల్లాము కాపురస్థుడు – ఆది 38 : 1,12,20

**అదుల్లాము** = దొడ్డి : లేదా విశ్రాంతి స్థలము. (1) యెరూషలేమునకు సమీపమందుండిన ఒక రాజకీయపట్టణము – యెహో 12:9,24; 15:33,35; 2 దిన 11:7; నెహె 11:30; మీకా 1:15 (2) యెరూషలేము దగ్గరనున్న ఒక పెద్ద గుహ – 1సమూ 22:1; 2సమూ 23:13; 1దిన 11:15

**అదొనికాము, అదోనికాము** = నా ప్రభువు లేచియున్నాడు. లేదా దేవుడు లేచియున్నాడు. జెరుబ్బాబెలుతోకూడ యెరూషలేమునకు తిరిగివచ్చిన కొందరి గోత్రపితరుడైన ఒక ఇశ్రాయేలీయుడు – ఎజ్రా 2:13; నెహె 7:18

**అదోనీబెజెకు** = బెజెకుయొక్క ప్రభువు. లేదా మెరుపుగల ప్రభువు. బెజెకను పట్టణమందు ఏలిన కనానీయుల రాజు – న్యాయా 1:5,6,7

**అదోనియా** = యెహోవా నా ప్రభువు. (1) రాజైన దావీదు నాలుగవ కుమారుడు – 2సమూ 3:4; 1దిన 3:2; 1రాజు 1:5; 2:28(23 సార్లు) (2) యూదా రాజైన యెహోషాపాతు కాలమందలి ఒక లేవియుడు – 2దిన 17:8 (3) నెహెమ్యాకాలమందలి జనుల ప్రధానులలో ఒకడు – నెహె 10:16

**అదోనీరాము** = నీ ప్రభువు సర్వోన్నతుడు. రాజైన సొలోమోను అధికారులలో ఒకడు – 1రాజు4:6; 5:14

**అదోనీసెదెకు** = నీతికి ప్రభువు. యెరూషలేములో ఏలి యెహోషువచేత చంపబడిన రాజు – యెహో 10:1,2

**అదోను, అద్దాను** = వారి అదృష్టము లేదా దురదృష్టము. జెరుబ్బాబెలుతోకూడ యెరూషలేమునకు వచ్చిన కొన్దరి గ్రామము – ఎజ్రా 2:59; నెహె 7:61

**అదోరాము** = మహాఘనత, మహామహిమ.

(1) దావీదు అధిపతులలో ఒకడు-2 సమూ 20:24 (2) రాజైన రెహబాము అధికారులలో ఒకడు- 1రాజు 12: 18

**అనన్యా** = యెహోవా మేఘము, లేక యెహోవా కప్పివేసెను. నెహెమ్యా కాలమందు యెరూషలేమునకు తిరిగివచ్చిన అజర్యా తాత - నెహె 3: 23

**అననీయ** = యెహోవా దయ, లేక యెహోవా కృప. (1) యెరూషలేములోని క్రీస్తు శిష్యులలో ఒకడు- అ.కా. 5:1,3,5 (2) మారుమనస్సు పొందిన సౌలునొద్దకు పంపబడిన దమస్కు కాపురస్థుడగు ఒక క్రైస్తవ సహోదరుడు - అ.కా. 9:10,12, 13,17; 22 : 12(3) పౌలును విమర్శించిన మహాసభాధిపతియైన ప్రధాన యాజకుడు - అ.కా. 23: 2; 24:1

**అనహరాతు** = భయమువలని మూలుగులు; లేక ఇరుకు మార్గము; ఇశ్శాఖారు గోత్రస్థానమందలి ఒక పట్టణము - యెహో19: 17,23

**అన్న,కృప** = (1) ఆషేరుగోత్రికురాలైన ఒక ప్రవక్తి - లూకా 2:36 (2) యూదుల ప్రధాన యాజకులలో నొకడకు - లూకా 3:2; యోహా 18:12,24; అ.కా. 4:6

**అనా** = జవాబిచ్చువాడు, లేక ఆలకించువాడు. (1) హివ్వీయుడైన సిబ్యోను కుమార్తె - ఆది 36: 2,14,18,25 (2) హోరీయుడైన శేయీరు కుమారుడు ఆది 36:20,29 (3) శేయీరు కుమారుడైన సిబ్యోను కుమారులలోనొకడు- ఆది 36: 24,25; 1దిన 1:40,41

**అనాకీయులు** = అనాకు వంశస్థులు- సంఖ్యా13:22,28; ద్వితీ 1: 28; 2:10,21; 9:2; యెహో 11: 21,22; 14: 12,15; 15:14; న్యాయా 1:20

**అనాకు** = కంఠహారము; లేక పొడుగు మెడ గలవాడు. యెహోషువ కాలమందు కనాను దేశములో నధికారియు చాలా ఎత్తరుడునైన ఒక నెపీలీయుడు - సంఖ్యా 13:33; యెహో 15:14; 21:11

**అనాతు** = జవాబిచ్చుట; లేక ఆలకించుట. ఇశ్రాయేలీయులకు న్యాయాధిపతియైన షమ్గరు తండ్రి - న్యాయా 3:30; 5:6

**అనాతోతు** = జవాబులు. (1) బెన్యామీను వంశస్థులలో నొకడు- 1దిన7:8 (2) నెహెమ్యా కాలమందు నిబంధనకు ముద్రవేసిన యూదులలో నొకడు- నెహె 10:19


**అనాతోతు** = అనాతు యొక్క ఊరు. బెన్యామీను గోత్రస్థానమునుండి లేవీయులకు ఇయ్యబడిన ఒక పట్టణము - యెహో 21:18; 1రాజు 2:26; 1దిన 6:60; ఎజ్రా 2:23; నెహె 7:27; 11:32; యెష 10:30; యిర్మీ 1:1; 11:21,23; 32:7,8

అనాతోతీయుడు, అన్నెతోతీయుడు, అనెతోతీయుడు, అన్నెతోతీయుడు= 2 సమూ 23:27; 1దిన 11:28;12:3; 27:12; యిర్మీ 29:26

అనాని= నీ మేఘము, దావీదు వంశస్థులలో నొకడు - 1దిన 3:24

రేడియో పాఠం

# నిర్గమ కాండము



ఆచార్య ఆరార్కె

సోదరీ సోదరులారా ! దేవుని పరిశుద్ధ వాక్యం రేడియో వాయుతరంగాలపై ప్రయాణమై వస్తున్నది. వాక్యం వింటున్న శ్రోతలు తమ అనుభవాలు మాతో పంచుకుంటూ మాకు రాస్తున్నారు. ఈ రోజున క్రైస్తవ కుటుంబాల కోసమై ప్రార్థన చేస్తున్నాం. అందరూ తలలు వంచి నాతో ఈ ప్రార్థన చేయండి. మహిమా ప్రభావ ములుగల మా తండ్రీ, పరలోక మందు, భూమి మీద ఉన్న ప్రతి కుటుంబం ఏ తండ్రిని బట్టి కుటుంబమని పిలువ బడుతున్నదో, ఆ తండ్రివైన నిన్ను స్తుతి స్తున్నాం. మహిమ పరుస్తున్నాం. క్రైస్తవ కుటుంబం ఒక చిన్న తరహా సంఘమై ప్రతి క్రైస్తవ సంఘము ఒక పెద్ద తరహా కుటుంబమై నిన్ను మహిమ పరచాలని ఎంతగానో, కోరుతున్నాము. కుటుంబాలలో వ్యక్తుల పరస్పర ప్రేమ సంబంధాలు బలమై, సన్నిహితమై నీ ప్రేమను కనపరుచునట్లు కృప దయచేయుమని వేడుకొంటున్నాం. నీవే కుటుంబాలకు శిరస్సువు. క్రైస్తవ కుటుంబాలలోని తల్లిదండ్రులు అన్న దమ్ములు, అక్క చెల్లెండ్రు తమ పరస్పర సంబంధాలలో ప్రభువును మహిమ పరిచేటట్లు ఆశీర్వదించుమని ప్రార్థన చేస్తున్నాం. బిడ్డలు తల్లిదండ్రులకు విధేయులై తల్లిదండ్రులు నీకు విధేయులై కుటుంబానికి నీవే కేంద్ర ఆకర్షణ అయి ఉండునట్లు, ప్రతి కుటుంబమును దీవించుమని వేడుకొంటు న్నాము. వివాహము చేసుకో బోయే నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్యాన్ని, వైవాహిక జీవితాన్ని దీవించు మని ప్రార్థన చేస్తున్నాం. నేటి సందేశాన్ని మా ఆత్మల కొరకై ఆశీర్వదించి మమ్ములను మీ వాక్య సమృద్ధితో నింపుమని మా శ్రోతల అక్కరలు క్రీస్తునందు తీర్చుమని యేసునామమున ప్రార్థన చేస్తున్నాము తండ్రీ ఆమేన్ ! సోదరీ సోదరులారా గత పాఠంలో ఈజిప్టులోని పదోతెగులును గూర్చి విన్నాము. జ్యేష్ఠ కుమారుణ్ని మరణ దూత సంహరించకుండా, ఇంటి ద్వారబంధానికి కమ్ములకు గొర్రెపిల్ల రక్తప్రోక్షణ ఉండాలని దేవుడు నిర్ణయించిన సంగతి మనం తెలుసుకొన్నాము. పస్కాపండుగతోపాటు పులియని రొట్టెలు కూడ తినటం జరిగింది. పస్కా జరుపుకున్న రాత్రి ఇశ్రాయేలీయులు

ఈజిప్టును విడిచి వెళ్ళారు. ఏడు రోజులు వారు రొట్టెలు మాత్రమే అనగా పులియని రొట్టెలు తిన్నారు. పులిసిన రొట్టెలు తినకూడదు. నిషిద్ధం. గమనించాలి. ఈ అధ్యాయంలో 14వ వచనం నుండి 20వచనం వరకు పులిసిన పిండిని గూర్చి చెప్పబడింది. పులిసిన పిండి అంటే చెడుగు పాపం అని అర్ధం. మత్తయి సువార్త 13 అధ్యాయంలో ఒక స్త్రీ మూడు కుంచముల పిండిలో కొంచెం పులిసిన పిండి పెట్టిందని చెప్పబడింది. ఈ పులిసిన పిండి మంచిది కాదు. ఇది వేషధారణ, పాపము మొదలైన వాటికి గుర్తు. మూడు కుంబాల పిండి అనగా దేవుని వాక్యం. అందులోకి తప్పుడు బోధ అనే పులిపిండి పెట్టబడింది. అనగా దేవుని వాక్య ప్రబోధంలో తప్పుడు సిద్ధాంతాలు చోటు చేసుకుంటున్నాయి. అందరూ బైబిలునే బోధిస్తారు. కాని అందులో కొంచెం తప్పుడు సిద్ధాంతం తెచ్చి కలుపుతారు. ఇశ్రాయేలు ప్రజలు ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలి. మత్తయి 16:6లో ప్రభువు అన్నాడు. చూచుకొనండి. పరిసయ్యులు, సద్దూకయ్యులు, అనే వారి పులిసిన పిండిన గూర్చి జాగ్రత్త పడండి. ప్రభువు మరోచోట అన్నాడు. నేను రొట్టెలను గురించి మీతో చెప్పలేదని మీరెందుకు గ్రహించరు ? పరిసయ్యులు, సద్దూకయ్యులు అనే వారి పులిసిన పిండిని గూర్చే జాగ్రత్త పడండి." యేసు శిష్యులు ఈ మాటలు గ్రహించలేకపోయారు. ఆ తరువాత వారు యేసు మాటలలోని భావాన్ని గ్రహించారు. పులియని రొట్టె రుచిగా ఉండదు. కొందరికి దేవుని వాక్యం పులియని రొట్టెలాగే ఉంటుంది. వారికి దేవుని వాక్యం అక్కరలేదు. అది వారికి రుచించదు. పులియని రొట్టె పులిసిన రొట్టె అంత రుచియైనది కాదు. అలాగే చాలా మంది యువతీయువకులకు లోకమనే పులిసిన పిండి రొట్టె ఎంతో రుచి అనిపిస్తుంది. కానీ దేవుని వాక్యం దేవుని బిడ్డలకు మంచిది. సోదరీ సోదరులారా ! ఇప్పుడు మనం నిర్గమ కాండం 12:21 నుండి వినబోతున్నాం. "మోషే ఇశ్రాయేలీయుల పెద్దలను అందరిని పిలిపించి వారితో అన్నాడు. "మీరు మీ కుటుంబాల చొప్పున మందలో నుండి పిల్లను తీసుకొని, పస్కా పశువును వధించండి. హిస్సోపు కుంచె తీసుకొని పళ్ళెములో ఉన్న రక్తంలో దానిని ముంచి, ద్వారబంధపు పైకమ్మికిని, రెండు నిలువు కమ్ములకును, పళ్ళెములోని రక్తం తాకించాలి. తరువాత మీలో ఎవరును ఉదయము వరకు తన ఇంటి ద్వారం నుండి బయలు వెళ్ళకూడదు. యెహోవా ఈజిప్టు దేశీయులను హతం చెయ్యటానికి దేశ సంచారం చేస్తూ, ద్వార బంధపు పైకమ్మి మీద రెండు నిలువు కమ్ముల మీద ఉన్న రక్తమును చూచి, యెహోవా ఆ తలుపును దాటి పోతాడు. మిమ్ములను హతం చెయ్యటానికి మీ ఇండ్లలోనికి సంహారకుణ్ని చొరనియ్యాడు.

ద్వారబంధం మీద రక్తాన్ని ఎలా ప్రోక్షిస్తారో గమనించారా ? హిస్సోపు యొక్క కొండ సీమలో విస్తారంగా పెరుగుతుంది. దానితో కుంచెను చేస్తారు. హిస్సోపు అనేది మన విశ్వాసానికి సాదృశ్య వస్తువు. అదే విధంగా విశ్వాసంతో క్రీస్తు రక్తాన్ని మన హృదయానికి, జీవితానికి, పూస్తాము ప్రోక్షిస్తాము. క్రీస్తు నీకోసం చనిపోయినప్పుడు ఆయన నీకోసమై చేసిన దివ్యబలియాగాన్ని గుర్తించాలి.

ఇప్పుడు పదో తెగులును గూర్చి తెలుసుకుందాం. ఈజిప్టు దేశం మీదికి దేవుడు పంపిన చివరి తీర్పు, చివరి తెగులు. దేవుడు తన ప్రజలను దీనికోసమై సిద్ధపరచి ఉంచాడు. గోషేను ప్రాంతము గత మూడు తెగుళ్ళను తప్పించుకొన్నది. గానీ ఈ చివరి తెగులును తప్పించుకోజాలదు. తప్పించుకోవాలంటే ఒకే మార్గం. ఇంటి ద్వార బంధానికి కమ్ములకు రక్తం ఉండాలి. ఈజిప్టు దేశీయులకు కూడ ఇది వర్తిస్తుంది. ఇంటి ద్వార బంధాలకు రక్తం పూయాలి. దేవుడు చెప్పినట్లు చేయాలి. అప్పుడు మరణ దూత ఆ ఇంటిని దాటి పోతాడు. ఒకానొక రోజున యేసు ప్రభువు క్రైస్తవులందర్నీ ఏమడుగుతాడు ? నీవు ఏ సంఘసభ్యుడవు అని అడుగడు. యేసుక్రీస్తు నీ రక్షకుడా ? పరిశుద్ధాత్మ నిన్ను యేసుక్రీస్తు శరీరంలోకి ప్రవేశ పెట్టాడా ? అట్టి బాప్తిస్మం నీకు లభించిందా ? అని అడుగుతాడు. అప్పుడే నీవు దేవుని సంఘంలో సభ్యుడవు.

మీరు నిరంతరము మీకు మీ కుమారులకు, దీనిని కట్టడగా ఆచరించాలి. యెహోవా తాను సెలవిచ్చినట్లు మీకిస్తున్న దేశమందు మీరు ప్రవేశించిన తరువాత మీరు దీనిని ఆచరించాలి. “మీ కుమారులు మీరు ఆచరించే ఈ ఆచారం ఏమిటని మిమ్ములను అడిగినప్పుడు మీరు చెప్పాలి. ఇది యెహోవాకు పస్కాబలి. ఆయన ఈజిప్టు దేశీయులను హతం చేస్తూ మన ఇండ్లను కాచినప్పుడు ఆయన ఈజిప్టులో ఉన్న ఇశ్రాయేలీయుల ఇండ్లను విడిచిపెట్టాడు.” అప్పుడు ప్రజలు తలలు వంచినమస్కారం చేశారు. అంతట ఇశ్రాయేలీయులు వెళ్ళి ఆలాగే చేశారు. యెహోవా మోషే అహరోనులకు ఆజ్ఞాపించినట్టే చేశారు. అర్ధరాత్రివేళ జరిగిన దేమనగా, సింహాసనం మీద కూర్చున్న ఫరో మొదలుకొని చెరసాలలో ఉన్న ఖైదీ యొక్క తొలి పిల్ల వరకు ఈజిప్టు దేశమందలి తొలి పిల్లల లందరిని, పశువుల తొలిపిల్లలన్నిటిని యెహోవా హతం చేశాడు. ఆరాత్రి ఫరో, అతని సేవకులందరూ, ఈజిప్టు దేశీయులందరు లేచినప్పుడు శవంలేని ఇల్లు ఒక్కటైనా లేకపోయినందున ఈజిప్టులో మహాఘోష పుట్టింది. గమనించాలి. ప్రతి ఇంటిలో జ్యేష్ఠకుమారుడు మరణించాడు.


(తరువాత వచ్చే సంచికలో)

# ప్రార్థన వేదిక

1. పి.మార్కు-మంగళగిరి
చిన్నకుమారుని ఉద్యోగం కోసం
2. రాహుల్-రేగడపల్లి
తండ్రి మారుమనస్సు కోసం
3. కె. సరోజని-నర్సారావుపేట
కుమారుని వివాహం కోసం
4. డి.క్రీస్తుదాసు-మంచిర్యాల
బిడ్డల ఆరోగ్యం, చదువుల కోసం
5. యం. హర్షవదన-కడప
జోయన్న ఆరోగ్యం కోసం
6. జె.జయరాజు- చోడవరం
భార్య ఉద్యోగం కోసం
7. రామన్న జోసఫ్- బళ్లారి
సేవా పరిచర్య కోసం
8. సి.సుశీలమ్మ- కర్నూలు
భాస్కర్ మారుమనస్సు కోసం
9. పి. క్రిష్టాఫర్-గిద్దలూరు
వృద్ధులమైన మా ఆరోగ్యం కోసం
10. కె. జ్యోతిరాజు- ఏలేశ్వరం
అన్నయ్య ఉద్యోగం, వివాహం కోసం
11. వి. విక్టోరియా- విజయవాడ
కుటుంబసభ్యుల రక్షణ కోసం
12. పి.యస్.కుమారి- పిఠాపురం
ఆరోగ్యం కోసం
13. జి.ఆర్. నాగేశ్వరమ్మ- సింగరాయకొండ
కుమారుని మారుమనస్సు కోసం
14. యం. వీరభద్రరావు- రాజమండ్రి
సమస్యల కోసం
15. సరోజని- పిడుగురాళ్ళ
ఆరోగ్యం కోసం
16. కె. నాగయ్య- తెనాలి
కుమారుని రక్షణ కోసం
17. యస్. ధనమ్మ- నంద్యాల
కుమారుని ఉద్యోగం కోసం
18. జయమ్మ- అనంతపూర్
భర్త మారుమనస్సు కోసం
19. కె. లలితకుమారి- విజయవాడ
నడుము నొప్పి స్వస్థత కోసం
20. వి. పద్మావిక్టర్- అనపర్తి
ఆరోగ్యం కోసం
21. జె.హెప్సిబా- ఒంగోలు
భర్త మారుమనస్సు కోసం
22. డి.జి. కమలమ్మ- తెనాలి
మీను, లీనుల వివాహముల కోసం
23. డి. సువర్ణరావు- తాడేపల్లి
కుటుంబ ఆదరణ కోసం
24. కె. దేవవరం- ఎమ్మిగనూర్
ఆరోగ్యం కోసం (పక్షవాతం)
25. వై. కోటిరత్నం- చీమకుర్తి
కుటుంబ సమస్యల కోసం
26. కె. క్రిష్టినా-మహబూబ్‌నగర్
నలుగురు సోదరిల వివాహాల కోసం
27. కె. నవనీతమ్మ- గుంటూరు
కుమారుని వివాహం కోసం
28. జి.మేరి- తెనాలి
కుటుంబ సమస్యల కోసం
29. కె. వజ్రమ్మ- కర్లపాలెం
భర్త ఆరోగ్యం కోసం
30. జె. మనోహర్‌బాబు- హిందూపురం
ఆరోగ్యం, ఆర్థిక సమస్యల కోసం

పొరుగువారి కోసం...

# సద్గురువు



## దేవుడు ప్రేమ

దేవుడు ప్రేమస్వరూపి. అందుకే ఆయన ఇదంతా చేస్తున్నాడు. ఇష్టం లేని ప్రజల్ని పట్టుకొని, నన్ను గౌరవించండని బలవంతం చేసే దేవుడు కాడు. నన్ను ఆరాధించండని నిర్బంధించేటంత వ్యర్థుడు కాడు. మన ఆరాధన దేవునికి ఏమీ కలుపదు. ప్రజల మెప్పుకు ఆయన ఏమీ అర్రులు చాచడం లేదు. మనమిచ్చేవాటితో ఆయనకేమీ ఐశ్వర్యం కలుగబోదు. ఆయన మనుషులను ప్రేమిస్తున్నాడు. అందుచేత వారిని వెదుకుతున్నాడు. ప్రజలందరూ పవిత్రులై ఎల్లకాలం ఆనందంతో బ్రతకాలని దేవుని కోరిక. ప్రజలు ఉత్తమమైన ఆశీర్వాదాలను అనుభవించాలని ఆయన కోరుతున్నాడు. మనుషులు దేవుణ్ణి తెలుసుకొని, ఆయనను దేవుడుగా ఘనపరచినప్పుడే ఈ శ్రేయస్సు లభిస్తుంది. ఈ క్షేమం మనకు హస్తగతం కావాలంటే దేవుణ్ణి ప్రేమిస్తూ, ఆరాధించాలి.

ప్రేమతో దేవుడు మానవుణ్ణి వెదుకుతున్నాడు. తనతో సరైన సంబంధం కలిగించుకోవడానికి "నా దగ్గరకు రండి" అంటూ దేవుడు మనల్ని పిలుస్తున్నాడు. అంటే, దేవుడు ఆత్మ గనుక మనం ఆయనను ఆత్మతో, సత్యంతో ఆరాధించాలని భావం. దేవుణ్ణి ఆయన స్వభావాన్ని అనుసరించి ఆరాధించాలి. మరే విధానమూ ఆయనకు ఇష్టం లేదు. యేసుప్రభువు చెపుతున్నట్లు యథార్థమైన ఆరాధన ఆత్మ సంబంధమైనదే. భౌతికమైన ఏ వస్తువులతో ఈ ఆరాధనకు సంబంధమే లేదు. ఆత్మలో సత్యంలో ఆరాధించాలంటే దేవుని మహత్తునూ, దేవుని వైభవాన్నీ గుర్తించి తీరాలి. యేసు శిష్యులలో ఒకరు ఈ విధంగా అన్నారు. "జగత్తునూ అందులో సమస్తాన్నీ సృజించిన దేవుడు భూలోకానికి పరలోకానికీ ప్రభువు గనుక మనిషి చేతులతో చేసిన ఆలయాలలో నివసించడు. తనకు ఏదో కొరత ఉన్నట్లు మనుషుల సేవలు అందుకోడు. ఆయనే అందరికీ జీవితాన్ని, ఊపిరిని, అలాంటి వాటన్నిటినీ ప్రసాదిస్తు న్నాడు."

ఈ పరమాత్మను ఎక్కడైనా ఆరాధించవచ్చు. మనం ఎక్కడ ఉన్నా ఆయనకేమీ భేదం లేదు. అంటే ఈ విషయంలో ఒక దేశంకంటే మరొకటి మంచిదనడు. పట్టణం కానివ్వండి, కొండలు కానివ్వండి, నదులు కానివ్వండి, ఒకదానికంటే ఒకటి మంచిదని ఆయన అనడు.

దేవుణ్ణి ఎక్కడైనా, ఎప్పుడైనా ఆరాధించవచ్చు. కానీ ఆరాధన ఆత్మలోనే జరుగవలసివుంది. ఆరాధన సత్యంలో కూడా జరగవలసి ఉంది. దేవుడు వెల్లడి చేసిన సత్యానికి వాస్తవమైనదై ఉండాలి. అందులో స్వార్థభావన, స్వంత చిత్తం, నటన ఏమాత్రం ఉండరాదు. "తనకు ప్రార్థన చేసేవారందరికీ - యథార్థంగా ప్రార్థించేవారికి - యెహోవా దగ్గరగా ఉన్నాడు."

వ్యర్థమైన ఆరాధనను గురించి యేసు ప్రభువు హెచ్చరిక చేస్తూ అప్పటి మత నాయకులతో ఇలా చెప్పాడు.

"ఈ ప్రజలు తమ పెదవులతో నన్ను గౌరవిస్తున్నారు గాని వారి హృదయం నాకు చాలా దూరంగా ఉంది. వారు నన్ను వ్యర్థంగా ఆరాధిస్తున్నారు. మానవ కల్పిత మైన నియమాలను దేవుని ఉపదేశాలుగా బోధిస్తున్నారు."

సద్గురువు దేవుణ్ణి గురించి చేసిన మరో దివ్యోపదేశాన్ని విందాం. దేవుడు పవిత్రుడు, ధర్మశీలుడు, న్యాయవంతుడు.

యోహాను సువార్త 17వ అధ్యాయంలో యేసుప్రభువు ప్రార్థన చేస్తూ, దేవుణ్ణి ''పవిత్రుడవైన తండ్రీ'' అనీ, "న్యాయవంతుడవైన తండ్రీ" అని చెప్పాడు.

దేవుడు తన క్రియలన్నిటిలో పరిపూర్ణుడు, తప్పు చేయనివాడు. దేవుడు అబద్ధం చెప్పడం అసాధ్యం. అన్యాయంగా, అక్రమంగా ప్రవర్తించడం, చెడుగును ఏ రూపంలో గానీ ప్రోత్సహించడం అసాధ్యం. ఆయనకు కల్మషం, చెడుగు, పాపం ఏ మాత్రమూ అంటవు. దేవుని పవిత్రత లోపం లేనిది, వర్ణించలేనంత వైభవంతో కూడింది.

దేవుని పవిత్రత గురించి బైబిలు అంతటా చెపుతుంది. అది దేవుని ప్రేమను, కనికరాన్ని గురించి చెప్పినదానికంటే, ఆయన పవిత్రత గురించే ఎక్కువగా మాట్లాడుతుంది. దేవుడు తన ప్రజలతో పదే పదే ఇలా చెపుతున్నాడు. "నేను పవిత్రుడనై ఉన్నట్టు మీరు పవిత్రులై ఉండండి." నేను దుర్మార్గతకు విముఖుడను. చెడుగు చేసేవారిని శిక్షిస్తాను అంటూ దేవుడు చెపుతూనే ఉన్నాడు. పరమాత్మ యొక్క పరమ ఉత్తమమైన గుణమే పవిత్రత. చెడుగు లేకపోవడం మాత్రమే కాదు, చెడుగును తీవ్రంగా ద్వేషించే పవిత్రత దేవునిది.

ఈ లోకంలో చెడుగు అంతటా ఉంది. కానీ ఈ చెడుగు దేవునిలో ఉన్నదనుకోవడం మహా ఘోరం. చెడుగును దేవుడు సృజించలేదు. చెడుగును దేవుడెన్నడూ ఆమోదించడు.

దేవునిలో చెడుగు ఏ మాత్రమూ లేదు.

"దేవుడు వెలుగు, ఆయనలో చీకటి అంటూ ఏమీ లేదు."

దేవుని పవిత్రత గురించిన జ్ఞానం ఏ కొంచెం ఉన్నవాడికైనా ఈ సత్యం ఇట్టే బోధపడుతుంది. దేవుని గుణశీలాలు నిష్కళంకాలు. ఈ విషయాన్ని యేసుప్రభువు నొక్కి చెప్పాడు.

పవిత్రుడైన దేవుని దగ్గర నుంచి వచ్చిన ఉపదేశమంతా పవిత్రమై ఉంటుంది. ఇలాంటి ఉపదేశం నీతిని కలిగిస్తుంది. ఆయన పవిత్రుడై ఉంటాడు. ఇతరులను

పవిత్రులను చేయడానికి ప్రయత్నిస్తాడు. మానవులతో నిజ దేవునికి గల సంబంధాలలో ఇది ఒక ప్రాముఖ్యమైన గుర్తు.

## సృష్టికర్త

యేసుప్రభువు ఉపదేశంలో మరో గొప్ప సత్యాన్ని మనం చూడగలం. దేవుడు విశ్వానికి సృష్టికర్త, సంరక్షకుడు, పరిపాలకుడు. మానవజాతిని గురించి యేసు ఇలా అన్నాడు; "సృష్టి ఆరంభం నుంచి దేవుడు వారిని స్త్రీ పురుషులుగా సృజించాడు''. బైబిలులోని ప్రథమ గ్రంథంలోని మొదటి అధ్యాయంలో ఈ విషయం ఉంది. బైబిలు, అందులోని అన్ని భాగాలూ దేవుని వాక్కు అని ఈ సద్గురువు నేర్పాడు. బైబిలులోని ప్రారంభ వాక్యాలను గమనించండి.

"ఆదిలో దేవుడు ఆకాశాలనూ, భూమిని సృజించాడు." అంటే, జగత్తు, నిత్యమైనది కాదు. అది తనంతట తానే ఏర్పడినది కాదు. ఈ జగత్తుకు ఆరంభం ఉంది. అది వాస్తవమైనది. దేవుడు దీనిని శూన్యంలో నుంచి చేశాడు.

సృష్టిలోనిది ఏదీ దేవునిలో ఒక భాగం కాలేదు. దేవుడే శాశ్వతుడు, స్వయంభువు. యేసు ఉపదేశం ప్రకారం దేవుడు లోకానికి ముందున్నవాడు, లోకానికి భిన్నమైనవాడు, లోకానికి పైగా ఉన్నవాడు.

"పర్వతాలు ఉనికిలోకి రాకముందే, భూమిని, లోకాన్ని నీవు సృష్టించకముందే నీవే దేవుడివి, శాశ్వతుడైన దేవుడివి."

(ఇంకావుంది)

### అక్టోబరు గ. ను. క ఆల్ కరెక్టు రాసిన వారి పేర్లు

మణిజయప్రకాష్– అమ్మిరెడ్డిగూడెం, బి.యన్. హేమలత–మదనపల్లి, పి. ప్రకాశరావు–మంగళగిరి,జి.కె.యల్. సుగుణమ్మ, జి. ఎస్. సునీతరావు – బద్వేల్, కె. విమల– కొత్తవలస, జి. శిరిషాషారోను– నెల్లూరు, కె. శెశీల్య, వై. ఎస్తేరమ్మ, వై. మాణిక్యం– కంచికచర్ల, హెచ్. సరళమ్మ–గిద్దలూరు, పి. ఆశీర్వాదము– పుసపాటిరెగ, కెంపురత్నకుమారి, కె. కనకమ్మ– హన్మకొండ, పి. దేవదానం–నంద్యాల, టి. సుమిత– విజయవాడ, కె. సమూయేలు– తాడేపల్లిగూడెం, ఐ. జెర్మియా–ఖమ్మం, జె.ప్రసాదరావు– రంపచోడవరం,యస్. దేవమణి–ఎమ్మిగనూరు, సి. రాణిప్రమీల– కర్నూలు, రాజశ్రీ చంద్రమణి– కుప్పం, జోసఫ్ కిషోర్– చింతగుంట,ఆర్. రాజ్యలక్ష్మి– మంతెన, యం. మేరి–కె.కొత్తపాడు, ఎస్. దేవమణి– కర్నూలు, ఎ. మణిరాజు– కడప, కె. విమల– హైదారబాద్, టి. శాంతిరత్నం– ఏలూరు, టి.దీనాక్రిష్టోఫర్–నక్కలగుట్ట, జి. రిబ్కమ్మ–కలసపాడు, కె.సి.యల్.సలోమి–భీమవరం, యం.మణిత ప్రభాకర్– నంద్యాల, జి. విక్టోరియా– కోడూరు.సి.హెచ్. కస్తూరిభాయి ఒక తప్పుతో వ్రాసినవారు: యు.ఎస్. పురుషోత్తం– కడప, దయామణి శ్యామలదేవి– నెల్లూరు, ఝూన్సీశాంతకుమార్– హన్మకొండ, వి. రొదే– వరంగల్, జాల కృపాదానం–గుంటూరు, జి. పాల్–కలశపాడు, యన్.మార్తమ్మ–గుంతకల్లు, ప్రభులత– ఆదిలాబాద్, స్వర్ణలత సుందర్–కడప, స్వర్ణలత ఏంజల్– కర్నూలు.

# నవంబర్ గళ్ళనుడికట్టు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | | | ◆ | 2 | ◆ | 3 | | 4 |
| | ◆ | ◆ | ◆ | 5 | | | ◆ | ◆ | |
| 6 | | | ◆ | ◆ | | ◆ | 7 | ◆ | |
| | ◆ | ◆ | 8 | 9 | ◆ | ◆ | 10 | | |
| ◆ | 11 | | ◆ | | ◆ | ◆ | | ◆ | ◆ |
| ◆ | | ◆ | 12 | | 13 | ◆ | 14 | | 15 |
| 16 | | | | ◆ | 17 | | ◆ | ◆ | |
| ◆ | | ◆ | ◆ | 18 | | ◆ | ◆ | 19 | |
| 20 | | | | ◆ | 21 | | ◆ | | ◆ |
| | ◆ | ◆ | ◆ | 22 | | ◆ | 23T | | |

**సూచనలు**

1. స్పందనలో ప్రింట్ చేసిన గ.ను.క లోనే పంపాలి. వేరుగా పంపినవి స్వీకరించబడవు.
2. పూర్తి చేసిన గ.ను.క. నవంబర్ 20 లోపు మాకందేటట్లు పంపాలి.

పూర్తిచేసి పంపిన వారి పేరు : ..............................................................................

స్పందన కోడ్ : ..............................................................................

## • అడ్డం

1. ఆయన - - - - లో ఉండగానే ఆయనను వేడుకొనుడి. (యెషయా )
3. అన్యాయస్థులు దేవుని రాజ్యమునకు - - - లు కానేరరు. (1 కొరింథీ)
5. ఆయన తన సిలువ మోసికొని - - - స్థలమను చోటికి వెళ్ళెను. (యోహాను)
6. యేసు దేవుని కుమారుడని నమ్మువాడు తప్ప లోకమును - - - వాడు మరి ఎవడు? (1యోహాను)
8. బుద్ధిలేనివారు తమ దివిటీలు పట్టుకొని తమతో కూడ - - తీసికొనిపోలేదు. (మత్తయి) (తలక్రిందులు)
10. నీవు పరుగెత్తునప్పుడు నీ - - - తొట్రిల్లదు. (సామెతలు)
11. గిద్యోను పనివాని పేరు - - . (న్యాయాదిపతులు)
12. ఇయ్యుడి, అప్పుడు మీకియ్యబడును. అణచి, కుదిలించి, దిగజారునట్లు నిండు కొలతను మనుష్యులు మీ - - - కొలుతురు. (లూకా)
14. క్రీస్తు సంఘమును ప్రేమించి కళంకమైనను - - - యైనను లేక

వాక్యముతో ఉదకస్నానము చేత పవిత్ర పరచెను. (ఎఫెసీ)

16. నా జనులను - - - - ప్రవక్తలకు దర్శనము కలుగకుండ రాత్రికమ్మును. (మీకా)

17. మీమీద నా - - ఎత్తుకొని నా యొద్ద నేర్చుకొనుడి. (మత్తయి)

18. - - యందు వాక్యముండేను. వాక్యము దేవునియొద్ద ఉండెను.

19. యాకోబు తన భార్యలను, దాసీలను, పిల్లలను తీసుకొని యబ్బోకు - - దాటెను. (ఆదికాండము)

20. - - - - లాడు నిప్పులు వారి మీద వేయబడును గాక. (కీర్తనలు100-150)

21. ఒక బీద విధవరాలు వచ్చి రెండు - - లు కానుక పెట్టెలో వేసెను. (మార్కు)

22. ''దేవుని పిలుపునకు కలుగు బహుమానమును పొందవలెనని - - యెద్దకే పరుగెత్తుచున్నాను" అంటున్నాడు అపొస్తలుడైన పౌలు.

23. దేవదూతలు పాపము చేసినప్పుడు దేవుడు వారిని పాతాళలోకమందలి - - - చీకటిగల బిలములలోనికి త్రోసివేసెను. (పేతురు)

## ● నిలువు

1. కొందరు మానుకొనినట్లు - - - - గా కూడుకొనుట మానుకొనకుడి.
2. సోలొమోను కుమార్తె పేరు - - - . (1రాజులు)
4. యోబు "ఆయన శోధించిన తరువాత నేను - - - - వలె కనబడుదును.
7. లంచము నీతిమంతుల మాటకు - - - - చేయించును. ( నిర్గమకాండము)
9. - - - యెద్దు మూతికి చిక్కము వేయవద్దు. (తిమోతి)
11. దేవా, నీవే రాజువు యాకోబునకు - - - - - కలుగనాజ్ఞాపించుము.
12. హేరోదు - - నిమిత్తము యోహాను తల తెమ్మని ఆజ్ఞాపించెను. (మార్కు)
13. ఇప్పుడు ఈ - - - - - బయలకు త్రోసివేయబడును. (యోహాను)
15. మోషే కొండ దిగకుండ - - - చేయుట ప్రజలు చూచి పోతపోసిన దూడను చేసికొనిరి. (నిర్గమకాండము)
19. - - - దినము దాని సంగతులను గూర్చి చింతించును. (మత్తయి)
20. పరిశుద్ధమైనది సహితం కుక్క - - వేయును. (మత్తయి)

## • అక్టోబర్ గ.ను.క జవాబులు •

**అడ్డం** ■ 1. గురుపోతు 3. రెహబాము 7. చితుకుల 8. మేలు 10. అర్పక్షదు 11. ఘనులు 12. వారు 15. హోముటలు 16. ప్రతిష్ట 17.నూను 19. కనుమబ్బు 20. అల్ప 21. కొలువు

**నిలువు** ■ 1. గుదియలు 2. ప్రేమించి 4. బాలశిక్ష 5. అకుల 6. రాత్రిఅగ్ని 9. మేఘవాహనుడు 10. దురుసు 13. కలుపును 14. నీతిమంతులు 18. జబ్బు 19. కల్ప